ANDHRA BHOOMI SECUNDERABAD Phone No. 74003.

File Copy
Dept. of Information and Public Relation, Hyd. A. P.

ఉదయం ★ ★ Regd: A-309

ఆంధ్రభూమి

ఎడిటర్: గో రా శా స్త్రి

ఆంధ్ర భూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-50
నెలకు	రు. 2-85	రు. 2-50

ఆంధ్ర భూమి ప్రకటన రేట్లు

క్లాసిఫైడ్ 99 అంకం వరకు		
కంట్రాక్టు	కాలం అంకం 18	6-00
100 అం. 12 నెలలు	- "	3-01
కంపెనీలు, వెండరు, కోర్టు నోటీసులు	"	6-01
కంపెనీ అర్థవార్షిక నివేదికలు	"	6-01

110341

సంపుటి: 2 సంచిక: 215 ★ సికిందరాబాద్, 21-5-1962 సోమవారం ★ 4 పేజీలు: 7 నయా పైసలు

విభేదాలకు స్వస్తిచెప్పి దేశ ఉజ్వల భవిష్యత్తుకై కృషిచేయాలి

గౌహాతిలో స్వల్పభూకంపం

గౌహాతి మే 20

నేడు ఉదయం వేకువవేళలో ఇక్కడ కొన్ని సెకండ్ల సేపు భూమి కంపించింది

నష్టం సంభవించినట్టు వార్తలేమీ ఇంతవరకు రాలేదు. (పి. టి. ఐ.)

రష్యా, బల్గేరియా నాయకులమధ్య ఏకాభిప్రాయం

చర్చల సమాప్తిపై సంయుక్త ప్రకటన

మాస్కో మే 20

తాము చర్చించిన విషయాలన్నింటిలోను ఏకాభిప్రాయం వ్యక్తమైనట్టు బల్గేరియన్ నాయకులతో రష్యాప్రధాని క్రుశ్చేవ్ జరిపినచర్చలపై నేడుసాయంత్రం విడుదలైన సంయుక్త ప్రకటన తెలుపుతున్నది.

ఈ సంయుక్త ప్రకటనపై రష్యా ప్రధాని క్రుశ్చేవ్, బల్గేరియా కమ్యూనిస్టు పార్టీ నాయకుడు టోడార్ ఝివ్‌కోవ్ సంతకాలు చేసినట్టు టాస్ వార్తా సంస్థ పేర్కొంటున్నది.

ఈ నెల 14వ తేదీన బల్గేరియాకు క్రుశ్చేవ్ నాయకత్వాన వచ్చిన రష్యా ప్రతినిధివర్గం నేడు స్వదేశానికి చేరుకొన్నది.

నేటి ప్రధాన అంతర్జాతీయ సమస్యలను తమ ఉభయ దేశాలమధ్య సంబంధాలను పెంపొందించేవిషయంపై చర్చించారట.

అనంతరం శాంతియుత విధానాలను అవలంబిస్తున్న పోలిష్టు దేశాలపై ఖరిష్చేవ్ యుద్ధాన్ని మరింత తీవ్రం చేయటం ద్వారా పశ్చిమదేశాలు సమాధానమిస్తున్నాయని ఆయుధోత్పత్తిని ఇనుమడింపచేయటం నాటో, సీటో కూటాల దురాక్రమణ చర్యలద్వారా ప్రమాదకరంగా ప్రవర్తిస్తున్నారని ఈ సంయుక్త ప్రకటన పేర్కొంటున్నది. (రాయిటర్)

'ఈద్' ఉత్సవ సభలో ఉపరాష్ట్రపతి ఉద్బోధ

జాతి పురోగతికి భావసమైక్యత అత్యంత ప్రధానమని డాక్టర్ జాకిర్‌హుస్సేన్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, మే 20

భావ సమైక్యత అత్యంత ప్రధానమని పేర్కొంటూ భారతదేశాన్ని సుసంపన్నం దృఢతరం చేయవలసిందిగా ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేను నేడుప్రజలకు ఉద్బోధించారు

కులమత భాషా విభేదాలకు శాశ్వతంగా స్వస్తి చెప్పవలసిందిగా ఉపరాష్ట్రపతి పదవీ స్వీకారానంతరం ప్రథమ పర్యాయంగా ప్రసంగిస్తూ ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేసారు

"మన గత కాలం మహోజ్వలమైనది. కానీ మన భవిష్యత్తు దానిని అధిగమించి ప్రకాశవంతం కావాలి. నేడు మనం మందరం ఒకజాతిగా సంఘటితం కాగలమా లేదా అనే విషయం పైననే రేపు జరగబోవున్నది. ఆధారపడి ఉన్నది" అని ఆయన అన్నారు

ఢిల్లీలో జాతీయ సమైక్యతా సాధక సంఘం ఏర్పాటు చేసిన ఈద్ వేడుకల సందర్భంలో ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ ప్రసంగించారు.

మత సామరస్యాన్ని ఉద్బోధించే గీతాలను కవులుగానం చేసారు. ఈ సందర్భంలో ఏర్పాటైన సమావేశంలో వివిధ మతాలకు చెందిన వారు పాల్గొన్నారు

మతోన్మాద విచ్ఛిన్నకరధోరణులను తుడిచిపెట్టేందుకై కృషిసల్పుతూ ప్రజల తమదృష్టినిదేశభవిష్యత్తుపై కేంద్రీకరించాలని. అవిచ్ఛిన్నంగా ఈ కృషి కొనసాగించాలని ఆయన అన్నారు.

ఉపన్యాసాల ద్వారా భావ సమైక్యతను సాధించాలనే ధోరణిని ఆయన వ్యతిరేకించారు తరుచుగా ఈ ప్రసంగాలవల్ల నిర్దేశిత లక్ష్యాలు నెరవేరవని ఆయన అన్నారు అందులో భావసమైక్యతవంటి సమస్య విషయంలో ఉపన్యాసాలెంతగా తగ్గిస్తే అంత క్షేమమని ఆయన అన్నారు.

ఈ సందర్భంలోనే నేను ప్రసంగించవలసిందని ఆహ్వానించినప్పుడు తాను ఉపన్యసించగోరటం లేదని తెల్పానని, ఈ లాంటి వేడుకలలో ప్రసంగాలకన్న నన్ని హితంగా పాల్గొనటమే ప్రధానమని శ్రీ జాకిరిహుస్సేన్ అన్నారు.

"జాతీయ సమైక్యతకు మతం ఒక అవరోధం కానియరాదని కేంద్రఇరిగేషన్ మంత్రిహఫీజ్ మహమ్మద్ ఇబ్రహీమ్ అన్నారు.

వివిధ మతాలకు చెందిన వారంతా కలిసి మెలసి ఈద్ వేడుకలు జరుపుకోవటానికి ఆయన ప్రశంసించారు

ఈ రకమైన సమైక్యవేడుకలు తరుచుగా జరుగుతుండాలని ఆయన అన్నారు.

మనమంతా ఏకకుటుంబానికి చెందిన వారమనే సత్యాన్ని ఎన్నటికీ మరువరాదు. మన మతాలు, భాషలు జీవన పద్ధతులలోని వైవిధ్యం జాతీయ జీవనాన్ని మరింతగా శోభాయమానం చేయాలేగానీ తుంటుపడ వేయరాదు. అని శ్రీ ఇబ్రహీం అన్నారు.

ఈద్, హోలీ, గురుపూరబ్, క్రిస్మస్ జాతీయ పండుగలుగా వేడుకలు జరపాలని జాతీయ సమైక్యత సాధన సంఘం నిర్ణయించినట్టు ఆ కమిటీ కన్వీనర్ కుమారి రాజకుమారి చోప్రా ప్రకటించారు.

డాక్టర్ జాకిర్ హుస్సేన్ జాతీయ సమైక్యతకు చిహ్నం అనిఆమె అన్నారు. ఆయన తన యావజ్జీవితాన్ని మతసామరస్య సాధనకై అంకితం చేశారని ఆమె అన్నారు.

ఈ వేడుకలకు అతిథులుగా వచ్చిన పార్లమెంటు సభ్యులకు, వివిధరాజకీయ పక్షాల ప్రతినిధులు ప్రముఖ పౌరులకు తన ధన్యవాదాలు అర్పించారు. (పి టి.ఐ.)

మున్సిపల్ పాలనాశాఖ మంత్రి శ్రీ ఆలపాటి వెంకటార్జిమయ్య గత శనివారం నాడు నగర కార్పొరేషన్ కార్యాలయాన్ని సందర్శించి నప్పటి దృశ్యం

ఇండోనీషియా బలాలకు ఇరియన్‌లో ఘనవిజయం

18 మంది డచ్ సైనికులను వధించి నిరాఘాటంగా పురోగమిస్తున్నట్టు విముక్తి దళ కార్యాలయం ప్రకటన

జకార్తా, మే 20

పశ్చిమ ఇరియన్‌లో (న్యూగినీ) జరుపుతున్న పోరాటంలో తమకు ఘనవిజయం చేకూరినట్టు సిలిబస్ దీవులలోని మకాసార్‌లో నెలకొల్పబడిన ఇండోనీషియన్ సైనిక కార్యాలయం నేడు ప్రకటించింది.

ఇరియన్ దక్షిణతీరంలోని సాక్ ఫాక్ వద్ద ఇండోనీషియన్ పాలిటిక్ దళాలు డచ్ సైనికుల దళాలను తరిమివేశాయనీ 18 మంది డచ్ సైనికులను వధించాయనీ ఇండోనీషియన్ సైనిక కమాండ్ ప్రకటించారు.

ఆదేశంలో మరికొంతదూరాన ఇండోనీషియన్ బలాలు క్రమబద్ధంగా పురోగమిస్తున్నాయనీ ఇరియన్ రాజధాని హాలెండ్‌కు పశ్చిమంగా 60 మైళ్ళ దూరంలోని డెవ్‌టాను ఆక్రమించాయని ఈ కమాండ్ ప్రకటించింది

పశ్చిమతీరంలో ఇండోనీషియా దళాల ప్రవేశం

హేగ్. ఇండోనీషియాపారాట్రూపర్ దళాలు పశ్చిమ ఇరియన్ నైరృతి మండలంలో దిగినట్టు డచ్ ప్రభుత్వ సమాచార శాఖ ప్రకటించింది.

ఆ రకంగా ఇండోనీషియా బలాలు ప్రవేశించటానికిది కేవ పశ్చిమాన డచ్ బలాలు ప్రతిఘటించాయనీ పోరాటంలో ఇద్దరు ఇండోనీషియన్ సైనికులు వారి నాయకుడు మరణించారనీ తమ వద్దనికేమీ నష్టంలేదని అధికార ప్రకటన తెలుపుతున్నది.

పసిపాపను ఎత్తుక పోవాలని కోతిప్రయత్నం

నెల్లూరు ఆస్పత్రిలోనర్సు చాకచక్యంవల్ల గండంతప్పిన సంఘటన

నెల్లూరు, మే 10

స్థానిక ఆస్పత్రినుండి నాలుగు నెలల వయస్సుగల పసిపాపను నిన్న ఒక కోతి ఎత్తుక పోతుండగా రక్షించ బడింది. హాస్పిటల్ లో ప్రవేశించిన కోతి పసిపాపను తీసుకవెళ్లుతుండగా తనపంఘటను గమనించిన ఆనిసువు తల్లి కేకలువేసి అల్లరిచేసింది.

ఈ అరుపులు కేకలు విన్న తక్షణమే హుటాహుటాగా వచ్చి కోతి తెలివి తేటలను ఉపయోగించి అతి చాకచక్యంగా ఏమాత్రం గాయం తగులకుండా కోతిమండి చంటిపిల్లను రక్షించింది. (పి. టి. ఐ.)

లావోస్‌లో మిశ్రమప్రభుత్వ స్థాపనకు అవకాశం

కలకత్తా విమానాశ్రయంలో ప్రిన్స్ సౌవన్నఫౌమా ప్రకటన

కలకత్తా, మే 20

లావోస్‌లో త్వరలోనే మిశ్రమం ప్రభుత్వం ఏర్పాటు కాగలదనే ఆశాభావాన్ని తటస్థ వర్గ నాయకుడు ప్రిన్స్ సౌవన్నఫౌమా నేడిక్కడ వ్యక్తం చేశారు.

లండన్ నుంచి లావోస్ తిరిగి వెడుతూ డమ్‌డమ్ విమానాశ్రయంలో సౌవన్న ఫౌమా నేటి ఉదయం పైవిధంగా అన్నారు

లావోస్‌లో ప్రస్తుతం చెలరేగిన సంక్షోభ పరిసమాప్తికి గల మార్గాలను రాజుకు తాను సూచించగలననీ. వీలయినంత త్వరలో ఆయనను సందర్శిస్తానని తటస్థ వర నాయకుడు అన్నారు.

థాయ్‌లెండ్‌కు అమెరికా సేనల తరలింపు లావోస్‌కు ప్రమాదమా అని ప్రశ్నించగా లేదు. థాయ్‌లెండ్‌కు సేనలు తరలించటానికి అమెరికా నిర్ణయం గైకొన్నందుకు విచారంగా ఉన్నది అని సౌవన్న ఫౌమా అన్నారు

లావోస్‌లో శాంతి భద్రతల పునరుద్ధరణకై అంతర్జాతీయ అజిమాయిషీ సంఘం చేస్తున్న కృషి సంతృప్తికరంగా ఉన్నదని ఆయన అన్నారు.

ప్రపంచ శాంతికి భంగం కలిగించే విధంగా లావోస్‌లో పరిస్థితి ఉన్నదని తాను భావించారనీ అయితే సమస్యపరిష్కారం కానంత్ వరకూ ప్రమాదమేనని ఆయన అన్నారు.

విదేశీయుల జోక్యమే పరిష్కారానికి అడుకడం

రంగూన్. లావోస్ సమస్య ఇప్పటికే పరిష్కారమై ఉండేదనీ, తమ ప్రయోజనాలకై ఇతరుల జోక్యంవల్లనే అంతరాయం కలిగిందనీ, సువన్నఫౌమా నేడిక్కడ అన్నారు.

జోక్యం చేసుకొన్న వారెవరో పేర్కొనకుండానే లావోస్ జాతీయ సమైక్యత అవసరమనీ వారి సరికే గుర్తించి ఉంటారని ఆయన ఆశాభావాన్ని ప్రకటించారు.

లండన్‌నుంచి లావోస్‌కు తిరిగి వెడుతూ కలకత్తా మీదుగా ఆయన నేడిక్కడికి వచ్చారు

లావోస్‌లో అమెరికన్ సేనల వార్త అసత్యమంటే

వియన్ చైన్; లావోస్ దక్షిణ ప్రాంతంలోని పాక్సేవద్ద 300 మంది అమెరికన్ నౌకాదళ సైనికులు వచ్చి దిగినట్టుగా కొందరు ప్రయాణికులు తెచ్చిన వార్తలను అమెరికా రాయబార కార్యాలయం ఖండించినది.

అమెరికా అదనపు బలాల రాక

బాంకాక్. అమెరికా విమానాలు నేడు అదనపు బలాలకు అయుధ సామాగ్రులను థాయ్‌లాండ్‌కు కొనివచ్చినవి తరానికి సమీపంలోనే అవసరమైన వెంటనే బలాలను దింపేందుకు సిద్ధంగా మరి రెండు అమెరికన్ యుద్ధ నౌకలున్నాయి. (రాయిటర్)

వాషింగ్‌టన్, మాస్కోవర్గాల ఆశాభావం

వాషింగ్‌టన్, మే 20

లావోస్ సమస్య ప్రశాంతంగా పరిష్కారం కాగలదన్న ఆశలు నిన్నటి దినం (శనివారం) వాషింగ్‌టన్ మాస్కో నగరాలలో రేకెత్తినవి

ఒకవారం క్రితం వామపక్షానికి చెందిన పథెట్ లావోస్ సైనిక దళాలు జామ్‌శా పట్టణాన్ని స్వాధీనం చేసుకున్న తరువాత, పోరాటం ఆగిపోవడం మళ్ళీ పోరాటం తలెత్తక పోవడం ఆశాచిహ్నాలుగా, వాషింగ్‌టన్ మాస్కో నగరాల రాజనీతిజ్ఞ వర్గాలవారు భావిస్తున్నారు ఇంతేకాకుండా మిశ్రమ మంత్రివర్గ స్థాపన విషయంలో రాకుమార్ త్రయ సంభాషణలు జరిగే సూచనలుకూడా కానవస్తున్నవని వాషింగ్‌టన్ వర్గాలవారు భావిస్తున్నారు

ఇండియా దురాక్రమణ వైఖరి ప్రదర్శిస్తున్నదట

భద్రతా మండలికి పాకిస్తాన్ విదేశ శాఖ ప్రతినిధి మొర

కరాచీ, మే 20

ఇండియా దురాక్రమణ దౌరణంపులు చేస్తున్నదని ఆరోపిస్తూ, ఈ విషయాన్ని భద్రతామండలితీర్మానం వరిగణించాలని పాకిస్తాన్ విదేశంగాశాఖ ప్రతినిధి నిన్న ఇక్కడ అన్నారు.

భారతదేశం దురాక్రమణ వైఖరినీ, వాయుకుల యుద్ధోన్మాద ప్రసంగాలను వరిగణించాలనీ, ఆక్రమిత కాశ్మీర్‌లో భారత్ దురాక్రమణ చర్యలను స్వేచ్ఛా తటస్థరాజ్యాలు నిరోధించాలనీ ఆప్రతినిధి పేర్కొన్నారు.

గత గురువారం రక్షణ మంత్రి కృష్ణ మీనన్ ఢిల్లీ ప్రసంగాన్ని ప్రస్తావిస్తూ, ప్రధాని, కాంగ్రెస్ అధ్యక్షుడు సంజీవ రెడ్డి కూడా ఇటువంటి ప్రసంగాలను చేశారని ఆయన అన్నారు.

పాకిస్తాన్ భద్రతకే ముప్పుతాటిల్లే పరిస్థితికి ఆందోళన పడకం మినహా తాము ఏమీచేయడం లేదన్నారు

మీనన్ తన నోటికొచ్చినట్లల్లా ప్రసంగిస్తున్నారనీ, నిందించారు.

ఎంతగానో పాకిస్తాన్ ఓర్మిపహించినదనికూడా ఆ ప్రతినిధి పేర్కొన్నారు

లాహోర్ యూనివర్శిటీ మూసివేతకు పాక్ ప్రభుత్వ ఉత్తర్వు

రావల్పిండి మే 20

సమ్మెను కొనసాగించాలని పెక్కుమంది విద్యార్థులు నిర్ణయించిన కారణంగా లాహోర్‌లోని ఇంజనీరింగ్ కాలేజీ యూనివర్శిటీని మూసివేయవలసిందిగా పశ్చిమ పాకిస్తాన్ ప్రభుత్వం ఉత్తర్వు చేసింది

వైస్ ఛాన్సలర్‌ను తొలగించాలనీ లోగడ బర్తరఫ్ చేసిన ముగ్గురు అధ్యాపకులను తిరిగి నియమించవలసిందనీ కోరుతూ విద్యార్థులు గత 10 రోజులుగా సమ్మె చేస్తున్నారు.

విద్యార్థులకు చెందిన ఒక ప్రతినిధి వర్గం గత శుక్రవారంనాడు రాష్ట్రపతుత్వ ప్రధాన కార్యదర్శిని కలుసుకొని సమ్మె విరమణ చేయనున్నట్టుగా తెలిపారు కానీ విద్యార్థులలో పెక్కుమంది ఆ నిర్ణయంతో తమకేమీ సంబంధం లేదంటూ సమ్మెను కొనసాగిస్తున్నారు.

యూనివర్శిటీ వ్యవహారాలపై దర్యాప్తు జరిపిన వైస్ ఛాన్సలర్ వైఖరి లోపభూయిష్టమని నిర్ణయించి ముగురు అధ్యాపకులను బర్తరఫ్ చేయవలసిందిగా సిఫార్సు చేసింది. అధికారులు వైస్ ఛాన్సలర్‌ను మండలి వారి అధ్యాపకులను తొలగించారు. ప్రభుత్వ చర్యవట్ల నిరసనగా విద్యార్థులు సమ్మె ప్రారంభించారు. (పి టి ఐ.)

జబల్పూర్, మే 20

కార్పొరేషన్ అధికారులిచ్చిన హామీని పురస్కరించుకొని జబల్పూర్ మున్సిపల్ కార్మికులు నేడు గత రెండు రోజులుగా సాగుతున్న సమ్మెను విరమించారు. (పి టి.ఐ.)

కెన్నెడీ, డిగాల్ మధ్య తీవ్ర విభేదాలు

నాటో కూటమిలో తొలి ప్రతిష్టంభనగా వాషింగ్టన్ వర్గాల ఆందోళన

వాషింగ్టన్, మే 20

అమెరికా ఫ్రాన్స్ అధ్యక్షుల నడుమ విధానాల విషయంలో ఏర్పడిన విభేదాలు నాటోకూటమి 13సంవత్సరాల చరిత్రలో అత్యంత తీవ్రమైన తొలి ప్రతిష్టంభనగా ఇక్కడ భావించటం జరుగుతున్నది

అగ్రరాజ్య ద్వయం మధ్య వివాద పరిష్కర్తగా యూరప్ వ్యవహరించాలని గత వారాంతంలో ఫ్రాన్స్ అధ్యక్షుడు డిగాల్ ప్రకటించటంతో వాయుకులనడుమ కల విభేదాలు బహిర్గతమైనవి.

తాము స్వయంగా అణ్వస్త్రబలాన్ని రూపొందించుకోవాలని ఫ్రాన్స్ కృతనిశ్చయంతో ఉండటం, దానికితోడు బెర్లిన్ పరిష్కారానికై రష్యాతో జరిపిన చర్చల విషయమై డిగాల్ పశ్చిమ జర్మనీ ఛాన్సెలర్ అడినోవర్ అమెరికాను బాహాటంగా విమర్శించటంపట్ల గత గురువారంనాడే కెన్నెడీ తమ అందోళనను వ్యక్తం చేసారు

ఎవరికి వారు అణ్వస్త్ర బలాలను రూపొందించుకోవటం ప్రమాదకారికాగలదని హెచ్చరికచేస్తూ యూరప్ సమైక్యత అట్లాంటిక్ కూటములలో విశ్వాసం ఉంచవలసిందిగా ఫ్రాన్స్‌కు గత వారంలోనే కెన్నెడీ రెండు సార్లు విజ్ఞప్తి చేసారు

అపలీ బెడదనం కాపరిస్తున్న అమెరికా ఫ్రాన్స్ విమర్శించినప్పటికి కూడా ఎదిపలా జరగనే విషయం నిరయించగలదని కెన్నెడీ హెచ్చరికచేశారు. ఈ విషయాలనే మరింత కఠినంగా అంతరంగిక చర్చలలో కెన్నెడీ ప్రకటిస్తున్నారని కూడా తెలుస్తున్నది

అట్లాంటిక్ కూటమి అనుమాయులలో మిగిలినవారందరు అయినా డిగాల్ సంకల్పాలను నివారించగలరనే ఆశాభావంతోనే కెన్నెడీ ఇంత కాఠిన్యాన్ని అవలంభించారని భావించటం జరుగుతున్నవి. (రాయిటర్)

రాష్ట్రపతి దర్శనానికై మూడువేలమంది రాక

న్యూఢిల్లీ, మే 20

రాజధాని నగరంలోని వివిధ విద్యాలకు చెందినవారు సుమారు మూడువేల మంది నేడు ఉదయం రాష్ట్రపతిని దర్శించాలనే కాంక్షతో రాష్ట్రపతి భవన్ వద్దకు వచ్చారు.

ముకుళిత హస్తులై రాష్ట్రపతి వారందరికి దర్శనమిచ్చారు. దీర్ఘించి వచ్చిన వారందరిని వాదవాలకు ఆయన ప్రత్యభివాదనం చేశారు. (పి. టి. ఐ.)

అర్జంటైనా పార్లమెంటు తాత్కాలికంగా రద్దు

బూనోస్ ఐర్స్, మే 20

అర్జెంటైనా ప్రభుత్వం నేడు దేశంలోని రాజకీయ పార్టీలన్నింటిని రద్దు చేసి పార్లమెంటును నిరర్థకంగా రద్దు చేస్తూ ప్రకటన చేసింది (రాయిటర్)

క్రిందిస్థాయిలో పార్టీ కమిటీలను పటిష్టం చేయాలి

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలకు ఎ. ఐ. సి. సి. ఆదేశం

న్యూఢిల్లీ మే 20

క్రిందిస్థాయిలో పార్టీ కమిటీలను తక్కబరిచే విషయం శ్రద్ధవహించవలసిందిగా కోరుతూ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలకు ఎ. ఐ. సి. సి ఒక సర్క్యులర్‌ను జారీ చేసింది.

అఖిలభారత కాంగ్రెస్ కమిటీని ఈ విషయంలో కొన్ని సూచనలు అందినవని కూడా ఈ సర్క్యులర్‌లో పేర్కొనబడింది. ఏ. ఐ సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ సంతకములతో ఈ సర్క్యులర్ విడుదలైంది

గ్రామస్థాయిలో ఎల్లప్పుడూ కమిటీలు ఉంటుండాలనీ పంచాయితీ సమితులు కాని వాటి సమాన సంస్థలతో కానీ మండల కమిటీలున్నిహిత సంబంధాలు కలిగి ఉండాలని కొన్ని నిర్దిష్టమైన సూచనలిచ్చాయని యివన్నీ పరిశీలించదగినవని శ్రీ సాదిక్ అలీ పేర్కొన్నారు ప్రతి సంవత్సరం కాంగ్రెస్ సంస్థ యథావిధిగా కొనసాగాలా లేక పార్లమెంటరీ పార్టీగా రూపొందాలా అన్న విషయాన్ని ప్రస్తావించి ఈ ప్రశ్న అసత్యమైనదిగాదని, ఈ సర్క్యులర్‌లో పేర్కొనబడింది.

పార్లమెంటరీవిధానాన్నే కాంగ్రెస్ అవలంబించి పున్నప్పటికీ యితరులతో పాటు అనేక ప్రాతిక్యూషను సమస్య అమలుపర్చి నిష్పాక్షికంగా పరిశీలిస్తువుండాలని ఈ సర్క్యులర్‌లో పేర్కొనబడింది.

సంస్థలో క్రమశిక్షణాపాఠాన్ని విషయంకూడా శ్రద్ధగా ఆలోచించాలని పి. సి. సి. లను ఏ. ఐ. సి. సి. కోరింది ఐక్యతతో కనిపక్రమశిక్షణతో మెలగని సంస్థ తన ధ్యేయాన్ని కోల్పోతుందని కూడా తెలుపబడింది.

గత జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు వాదులే కొందరు ప్రత్యర్థులుగాను మరికొందరు పరోక్షంగాను సంస్థ అధికార సభ్యులకు వ్యతిరేకంగా ఏమాత్రం భయము భీతి లేకుండా వ్యవహరించారనీ క్రమశిక్షణను గురించి ఆందోళన పడటానికి ఇదే ముఖ్యకారణమని ఈ సర్క్యులర్ లో వివరించబడింది.

కార్యవర్గం ఈ విషయం పరిశీలించి ఏడుగురు సభ్యులతో ఒక సంఘాన్ని నియమించారు క్రమశిక్షణా రాహిత్యాన్ని రూపొందేందుకు ఈ సంఘం కొన్ని సూచనలు చేస్తుంది కానీవాటిని పాటించటం అఖిలభారత రాష్ట్ర సంఘంపై ఆధారపడి ఉంటుంది

ఏదో కొందరు వ్యక్తులను శిక్షించినంత మాత్రాన క్రమశిక్షణబాగుపడదు కాన కొన్ని సందర్భాలలో అలా శిక్షించడం అవసరమే అయినప్పటికీ కారణాలను తుణంగా పరిశీలిస్తే, అది సంస్థ మీదభక్తి లేనట్లే అవుపడుతుంది. మిల్ సింహద్వారంవద్ద కనుపించారని

చైనీయులు సరిహద్దు పట్టణం ఫోటోలు తీసిన సంఘటన

ఈ నెల 10వ తేదీన జరిగినట్టు నేపాల్ కాంగ్రెస్ నాయకుని ప్రకటన

జోగ్బానీబీహార్, మే 20

భారతనేపాల్ సరిహద్దులో ఈ నెల 10 వ తేదీన కొంతమంది చైనీయులు కనిపించారనీ సరిహద్దు పట్టణమైన జోగ్బానీపై ఫోటోలు తీశారనీ ప్రముఖనేపాల్ కాంగ్రెస్ నాయకుడూ, రద్దుఅయిన పార్లమెంటుసభ్యుడూ శ్రీ సురేంద్ర ఉపాధ్యాయ గత శుక్రవారం ఇక్కడ ఒక ప్రకటన చేశారు.

ఓబిజి 978 నంబరుగల జీపులో బిరాటినగర్ నుంచి రాణి-జోటీ-బన్సార్‌కు సుమారు అరుగురు చైనీయులు వచ్చారని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు

ఫొటోలు తీయకుండా అక్కడి స్థానికప్రజలు అడ్డురాగా వెంటనే వెళ్ళిపోయారని మళ్ళీ బిరాట్ నగర్ జూట్ మిల్ సింహద్వారంవద్ద కనుపించారని శ్రీ ఉపాధ్యాయ అన్నారు అక్కడి నుంచి జోగ్బానీ రైల్వేస్టేషన్ ఫొటోలు కూడా తీశారని శ్రీ ఉపాధ్యాయ తెలిపారు. (పి టి ఐ.)

హైదరాబాద్, మే 20

ఉస్మానియా పట్టభద్రుల సంఘపు 29వ వార్షికోత్సవం జులై రెండవ వారంలో జరుపుటకునిశ్చయించబడ్డది.

అల్జీరియా యుద్ధ విరమణ ఒప్పందంపై సంతకం

టునిస్, మే 20

మార్చి 19వ తేదీన అల్జీరియా యుద్ధ విరమణ ఒప్పందంపై సంతకం జరిగి వాటినుంచి జోటీ వరకు శ్వేతజాతి సమస్య సైనిక సంస్థ పాగించిన హింసాకాండలో 8000 మంది ముస్లిములు వఖంచ బడుట్టు అల్జీరియా వార్తా సంస్థ తెలుపుతున్నది. ఇంత వరకు ఎలియన్ ఒప్పందంలో అమలో కనుదాంకూడా ఉరగాతేరని ఈ వార్త సంస్థ స్రవించింది

సంక్షుభిత లోకానికి శాంతివర్షధార

—:(o):—

బుద్ధజయంతి సందర్భంలో రాష్ట్రపతి రాధాకృష్ణన్ సందేశం

బుద్ధగయ, మే 20

నిన్నటి దినం, బుద్ధుని జీవితంలోని మూడు ముఖ్య ఘట్టాలు జరిగిన వైశాఖ పూర్ణిమ పుణ్యదినంనాడు, దేశం నలుమూలలనుంచి భిక్షువులు, బౌద్ధసన్యాసులు, సన్యాసినులు, ఇక్కడచేరి బుద్ధ జయంత్యుత్సవాలలో పాల్గొన్నారు.

ప్రభాత సూర్యునీ ప్రశాంత కిరణాలు, 170 అడుగుల ఎత్తైన మహాబోధి ఆలయంపై ప్రసరించి అరుణ దీప్తి ప్రతిఫలింప చేస్తున్న పవిత్రమధుర వేళలో కాషాయాంబర ధారులైన బౌద్ధ భిక్షువులు టిబెట్ నుంచి వచ్చిన లామాలు బౌద్ధధర్మ సూత్రాలను పఠనం చేస్తూ, ఆలయానికి సాగి వెళ్ళారు కొత్త ఢిల్లీలో జరిగిన బుద్ధ జయంతి సభకు కేంద్రమంత్రి శ్రీ మెహర్ చంద్ ఖన్నా అధ్యక్షత వహించారు. ప్రధాని నెహ్రూ నాయకత్వం క్రింద భారత ప్రభుత్వం బుద్ధ దేవుని సూత్రాలను అనుష్ఠించ డానికి కృషి చేస్తున్నదని ఆయన ఉద్ఘాటించారు.

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, బుద్ధ జయంతి సందర్భంలో మహాబోధి సంఘానికి ఒక సందేశంపంపుతూ ప్రస్తుత ప్రపంచపరిస్థితి దృష్ట్యా, బుద్ధ సందేశం అత్యంత ప్రధానమైనదని అన్నారు.

అటవీశాఖ ఉద్యోగులకు అఖిల భారతశాఖ

న్యూఢిల్లీ, మే 20

అటవీశాఖ ఉద్యోగులకు ఇండియన్ ఫారెస్టు సర్వీసు అన్న పేరుతో అఖిల భారత శాఖను నెలకొల్పడానికి భారత ప్రభుత్వం తలపెట్టినదనీ ఇతర అఖిల భారత సర్వీసుల మాదిరిగానే ప్రతి రాష్ట్రానికి సముచితమైన సంఖ్యలో ఉద్యోగుల కోటా ఉండగలదని వారిని సెంట్రాలికి డిప్యుటేషన్ పై పంపగలరని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహించే పోటీ పరీక్షల ద్వారా ఉద్యోగనియామకం జరుగుతుందని కేంద్ర దేశీయాంగమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఈరోజు లోక్ సభలో శ్రీ ఓజా ప్రశ్నకు ఇచ్చిన లిఖిత సమాధానంలో తెలియజేశారు అయితే ప్రతి రాష్ట్రంలోను సీనియర్ ఉద్యోగాలలో కొన్ని రాష్ట్ర అటవీశాఖ ఉద్యోగులలో భర్తీ చేయగలరని ఈ శాఖ వివరాలు ఇంకా నిర్ధారణ చేయలేదని రాష్ట్ర ప్రభుత్వాలలో సంప్రదింపులు జరుగుతున్నాయని కూడా ఆయన తెలియజేశారు.

హరద్వార్‌లో భారీ విద్యుత్ పరికరాల యంత్రాగారం

న్యూఢిల్లీ, మే 20

భారీ విద్యుత్ పరికరాల తయారీ కొరకై ఉత్తర ప్రదేశ్‌లో ఈ హరద్వార్ సమీపంలో ఒక యంత్రాగారం నెలకొల్పడానికి పూర్తి వివరాలతో కూడిన ప్రాజెక్టు నివేదిక రూపొందించే నిమిత్తం రష్యాకు చెందిన ప్రామేష్ ఎక్స్‌పోర్టు సంస్థ భారత దేశానికిచెందిన భారీవిద్యుత్ పరికరాల లిమిటెడ్ కంపెనీలమధ్య ఒప్పందంపై సంతకాలు జరిగాయి రష్యా సంస్థ తరపున ఆపసంస్థఉపాధ్యక్షులు శ్రీ యస్. యల్. జెనిన్ న్యూఢిల్లీలోని భారీ విద్యుత్ పరికరాల కంపెనీ తరపున ఆ కంపెనీ అధ్యక్షులు శ్రీ కె. వి. మాథుర్ సంతకాలు చేశారు

భారత, రష్యా దేశాల అప్పు ఒప్పందం క్రింద మూడవ ప్రణాళికలో చేపట్టిన ప్రాజెక్టులలో ఇదొకటి. ఈ యంత్రాగారంలో హైడ్రాలిక్, అనిరిటెర్బైనుల వంటివిద్యు దుత్పాదకరాలు తయారు చేయడానికి ఉద్దేశించ బడింది ఆదేశాక ఉక్కు మిల్లులకు ఇతర భారీ పరిశ్రమలకు అవసరమయ్యే ఎలక్ట్రిక్ మోటారులు కూడా యీ యంత్రాగారంలో తయారౌతాయి.

పంచాంగం

సోమవారం

21-5-1962

శ్రీ శుభకృతు సం॥ర వైశాఖ బహుళ విదియ సాయంత్రం 7-51 వరకు తెల్ల సాయంత్రం 6-38 వరకు, పర్యం రాత్రి 2-34 మొదలు 4-10 వరకు

వ్యాపారస్తులకు - వెండి బంగారాలు తేజి ప్రత్తికూలు నిలకడ, నూనె దినుసులు తేజి, పసుపు తేజి ధాన్యాలు అవరాలు తేజి

రైతులకు:- పసుపులు కొనుటకు, బావులు త్రవ్వుటకు మాత్రం మంచిది

ముఖ్యచిరస్థులు:- వర్షాభావాలకు, ఉద్యోగ ప్రయత్నాలకు, వ్యాయామక్రీడలకు, స్థిరాస్తి అగ్రిమెంట్లకూ యంత్రాగములు కొనుటకు, డబ్బు లావాదేవీలకు, అధికారులను కలుసుకొనుట బంధుమిత్రుల సహాయము పొందుటకు అనుకూలము.

అదృష్ట సంఖ్యలు.-9-3-7

వరంగల్ ఇంజనీరింగు కళాశాల నిర్మాణం

లోక్‌సభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మే 20

వరంగల్ ప్రాంతీయ ఇంజనీరింగు కళాశాల నిర్మాణపు పని నిమెంటు లభ్యతాక్షామ పోవడంవల్ల పూర్తిగా నిల్చిపోలేదనీ, అయితే నిమెంటు కొరత వల్ల ఆలస్యమౌతున్నదనీ, ఆ కళాశాలనుంచి వచ్చిన సమాచారాన్నిబట్టి సాలుగు హాస్టలు బ్లాకులు బోధనాల హాలులు, కళాశాల భవనానికు చెందిన రెండు యూనిట్లు వర్కుషాపులకు చెందిన రెండు యూనిట్లు 1962 జూలై నాటికి సిద్ధంకాగలవని తెలిసినదని కేంద్ర వైజ్ఞానిక పరిశోధనలు సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ లోక్ సభలో శ్రీ ఇ. మధుసూదన రావు ప్రశ్నకు యిచ్చిన సమాధానంలో తెలియజేశారు.

పరిశ్రమలకు అవసరమయ్యే యంత్రాల ఉత్పత్తి

న్యూఢిల్లీ, మే 20

చిన్నతరహా పరిశ్రమలు మినహాగా ఇతర అన్ని పరిశ్రమలకు అవసరమైన పెద్ద యంత్రపరికరాలు 1960లో 88 80 కోట్ల రూపాయలు విలువగలవి ఉత్పత్తి అయ్యాయని 60-61లో ప్రభుత్వ రంగంలో ఉత్పత్తి అయినవాటి విలువ రు. 8 91 కోట్లని, 1956లో ఉత్పత్తి విలువ రు. 38 97 కోట్లుకాగా 61లో రు 11.20కోట్లని కేంద్రఉక్కుపరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రమణ్యం డాక్టర్ రామన్ శేన్ ప్రశ్నకు లిఖితంగా తెలియజేశారు,

అక్రమ లాటరీ నిర్వహణ నేరంపై వర్తకుని అరెస్టు

(ఆంధ్రభూమి విశేషం)

హైదరాబాదు, మే 20

నగరంలోని ఒక వ్యాపారస్థుడు అనుమతిలేకుండా లాటరీ నడిపినందుకు నేరమారోపణపబడి, సిటీ 7 వ మెజిస్ట్రేటు శ్రీ జమాలోద్దీన్ చేరు 200/- జరిమాన మీద విడుదల చేశారు

పాహాడీషరీఫ్ గంజుసర్కిల్ ఇన్స్పెక్టరు విద్యారావుద్వారా నగర పోలీసులు అబుల్ ముతాలిబు (40) అనే వ్యాపారస్థునిపై న్యాయవాది వెల్జీక్ బారిటీసు పండు అను పేరపీల్ఖానాలోని ఒక యింటిలో అనుమతిలేని ఒక లాటరీని నడిపినాడని అభియోగం తెచ్చారు.

లాటరీటిక్కెట్లు 30 నయాపైసల కొకటి చొప్పున ఒకటవజూలై 1961 నుండి 24 జూలై 1961 వ అమ్మబడ్డాయనీ ఆటు బహుమతులు ప్రకటింపబడ్డాయనీ తెప్పబడుచున్నది,

692 టిక్కెట్లు కౌంటర్ పైళ్లు ఒక సీలువేసిన పెట్టెలో భద్రపరుపబడి 24 జూలై 1961 నాడు లాటరీ తీయబడి ఆటు బహుమతులు ప్రకటింపబడ్డాయి

ముతాలిబ్ నడపించిఉండిన ఈ లాటరీ ఐ. పి. సి 294 (ఏ) సెక్షన్‌లో తెలిపినట్లు రాష్ట్రలాటరీకాని రాష్ట్ర ప్రభుత్వంచేతకాని భారతప్రభుత్వంచేతకాని అనుమతింపబడ్డదికాని కాదనీ కాబట్టి నిందితుడు పైసెక్షన్ ప్రకారం శిక్షార్హుడనీ అన్నారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముతాలిబుపై చర్యనడపుటకు మంజూరీఇచ్చింది.

ప్రాసిక్యూషన్ తరపున వి. పి. పి టి. శ్రీ వి. అవ్యయ్య హాజరైనారు.

ప్రభుత్వ సాంకేతిక పరీక్షలు

హైదరాబాదు, మే 19

విద్యాశాఖ డైరెక్టరు ప్రకటించుచున్నారు —

(1) ప్రభుత్వ మొదటి గ్రేడు (లోయర్) డ్రాయింగు పరీక్ష (2) ప్రభుత్వ కట్టుపని అల్లిక పనుల ప్రవేశ పరీక్ష (3) భారతీయ సంగీత, నృత్య ప్రవేశ పరీక్ష ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్య మరియు శిక్షణ లోయర్ డ్రాయర్స్ హైదరాబాదు వేసవి జూలై 1962లో జరుపబడును. ప్రభుత్వ సాంకేతిక పరీక్షకు ప్రొత్తగా కూర్చొనుచారు కాని 1961 ఏప్రిల్ నెల పరీక్షలో అయా విషయాలలో తప్పిపోయి అభ్యర్థులుకాని ఈ పరీక్షలో పాల్గొనినట్ల కర్హులు.

అభ్యర్థనా పత్రాలు చేరవలసిన తుది తేదీ 25-5-1962.

* యథాలాపం *

ఎక్కడో చూశాను నిన్ను.
ఎప్పుడో చూశాను నిన్ను

కాల ప్రవాహాతీరంలో కళ్ళులేని కలోదితైకూచున్న సమయాన, నీకన్నతెరలు జారిజీవితాన్ని విధవరాలిగా చేసిన నప్పుడు, భిక్షాపాత్ర భారిగాఉన్న వేళ, గోవు లేగ దూడవంక జాలిగా చూచినప్పుడు, అర్ధరాత్రి చంద్రబింబం సూర్యుడిగా కనుపించినప్పుడు, కన్నతల్లి కళ్ళలో అమావాస్యనాటి వేళ్యచూపులో చి నప్పుడు పాలు పిరికితే వచ్చినవిషం ధారకట్టి నప్పుడు రోడ్డు వెంట వెడుతుంటే నా నీడే తేచినిలుచుని నా తో మాట్లాడినప్పుడు, నువ్వే నాకు కనపించావు.

నిశ్చయం లేని నిశ్చయాల మధ్య నివురు కప్పిన నిప్పు కణాల మధ్య, నిడబాడు నిశ్చల భవనాల మధ్య, ఆకాశ నిస్వనాలమధ్య, అనుమానాల మధ్యల మధ్య, వడుతూ, తేస్తూ, నడుస్తూ వెడుతున్నప్పుడు నువ్వే దూరంగా మంచుగిరునువ్వునవ్వావు

సాయంత్రం అవుతూ ఉంది. నగరం బద్ధకంగా ఒళ్ళువిరుచుకుంటూ ఉంది. వెళుతున్నాను రోడ్డుప్రక్క ఒకవిద్దుదీవ స్తంభం కింద నీవుకూచుని ఉన్నావు. అట్లు పోస్తున్నావు అరిపోతున్నకుంపటి ఊదుతూ ఉన్నావు నీముంగురుల మీద కాస్తూనా నక్షత్రాల్లా రాలినబూది అదో వింత సోయగాన్ని ఇచ్చింది నీ ముఖానికి నా అడుగులు నీ ముందు నుంచి నడిచివెళుతున్నాయి. ఒకమాటు అలాఅరువుగా కళ్ళెత్తి, ఒక నన్నని హిమజాలుకలా చూచావు. పాటల్లే సాగినచూపు. అడుగులు తూలిపడబోయి. నిలద్రొక్కుకుని, అస్తమించిన లోకాన్ని మళ్ళీస్మృతి దీపంతో వెలిగించుకుని నడకసాగించాను. మళ్ళీ నీ కోసం వచ్చాను నీవుఅక్కడలేవు ఎక్కడికి వెళ్ళావని చుట్టువక్కల వాళ్ళని అడిగాను

అసలు నీవు అక్కడ లేనే లేవని వాళ్ళు అన్నారు

రైల్లో వెళుతున్నప్పుడు బస్సులో వెళుతున్నప్పుడు ఎక్కడో, ఎప్పుడో ఎందుకో మెరిసి పోతావు నీవు నిన్ను పిలవాలని అనుకుంటాను ఒక్కోసారి దూరంగా పొలాల్లో కుప్పలు నూరుస్తూ ఉంటావు. మరోసారి కళుంతలలా వారింజపాదులకు నీళ్ళు పెడుతూఉంటావు మరోసారి వృద్ధుడూ అందుడూ అయిన తండ్రిని కర్రతో దోవ చూపుతూ రైలు పెట్టెలో ప్రవేశించి పాట పాడుతావు. మరోసారి ఏకాడిలాగ కార్ లోనో నిర్దాక్షిణ్యంగా నవ్వుతూ పాన్థులనుని ప్పృహలో ముంచివేసి వెళుతూ కనుపిస్తావు.

నీకోసం వెదికాను నీవు మళ్ళీ కనుపిస్తావని పాఠశాల-సృష్టివిధం పొలిమేరల కావల - మధువిహాయస వీధుల మనో గంధర్వ విమానం సంచరించే వేళల అరుణ కిరణాల్కనయనాలతో అగాధ పాత్రికా గర్భాంతరంలో నీ వదనం సాక్షాత్కరిసుంటేమోనని చూశాను. అగుపించని నీకోసం, అంతరంగం అలమటించి నప్పుడు, నగ్న మనోహరంగా ముందునిల్చిన విశ్వవేళ్యను గాఢంగా అదుముకుని నిమీలిత నేత్రాంచలాల కొవల్లో ఎక్కడైనా నీ అడుగుజాడలు అవతరించి అనుగ్రహిస్తాయేమోనని చూశాను. రాత్రి నగరం నిద్రించిన తరువాత వెర్రివానిపళకార పాటలో నువ్వు వినిపిస్తావేమోనని విన్నాను

ఆలయంలో కుంటిబాలైన ప్రియభిక్షువు రాక కోసం ఎదురు తెన్నులు చూచే అంధభిక్షుకి అంతర్లోచన దీధితిలోని కోసం వెతికాను వెదికాను. వెదికాను కానీ నీవు రైల్కెక్కి "టాటా" చెప్పి అవధిలేని అగమ్యంలోకి వెళ్ళావు

నిడుదు మనంకలుసుకున్న రోజుల్లో నింగి నిశ్చలంగా ఉండేది. నిప్పుమండుతూ ఉండేది నీతి నిండుగా ఉండేది ఆలయంలో సన్నాయి పాట హాయిగా వినిపించేది అర్ధరాత్రి గువ్వన మల్లెల పరిమళం పొగ తీగలుగా విరజిమ్మేది.

కాలం హాలా హాలం కుమించ లేదు శాంతి నివస్త్రంగా వీధివెంట నడవలేదు మని మి మారు వేషం వేసుకోలేదు పాటున్నల్లగా కనపించలేదు

నేడు మనం కలుసుకున్న క్షణంలో రణం, భయం, భ్రాంతిదాగిఉంది ఆకాశం విధవరాలిలా ముసుగు వేసుకుని నక్షత్రాలను ఏడుస్తోంది. వాకిలి మూసారు. వీధుల్లో దెయ్యాలు తిరుగుతున్నాయి. కాలికింద - ప్రమాదాల 'జలబు' బయట పడుతున్నాయి మార్కెండేయుడికి మృత్యు ఘడియలు దగ్గరికి వచ్చాయి. సీత సావిత్రి శాపాలు 'ఎఫెక్ట్ లెస్' అయ్యాయి. కాంగ్రెసు ఎన్నికల్లోమళ్ళీ గెలిచింది.

రేపు మళ్ళీ మనం కలుసుకోం బహుశా నీవు అత్తవారింటికి వెళుతున్నావు నేను యుద్ధంలోకి వెళుతున్నాను అక్కడ నేను మరణిస్తాను. నీవు ఆరోశే అస్పత్రిలో ప్రసవిస్తావు

బెల్లకొండ

బొగ్గు ఉత్పత్తి ప్రమాణాల సాధనకు గనుల విలీనీకరణం

—:(o):—

అవసరమైతే చర్య తీసుకోడానికి ప్రభుత్వం వెనుకాడబోదని శ్రీ కె. డి. మాలవీయ ప్రకటన

కలకత్తా మే 20

సంయుక్తంగా మేలురకం బొగ్గు ఉత్పత్తి సాధ్యమైన పక్షంలో అట్టి గనులను విలీనంచేయడానికి ప్రభుత్వం వెనుకాడబోదని కేంద్ర గనులు ఇంధనం శాఖల మంత్రి శ్రీ కె. డి. మాలవ్యా నిన్న యిక్కడ పేర్కొన్నారు.

బొగ్గు అవసరాలు నానాటికీ పెరుగుతున్నందున లభ్యాలను అధిగమించి కూడా బొగ్గు ఉత్పత్తిని సాధ్యమైనంత వరకు వృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన చెప్పారు. దేశంలో బొగ్గు అధికోత్పత్తి సమస్య త్వరగా పరిణమించిందని సమావేశాలు, చర్చలు పూర్తయ్యే వరకూ దీనిని వాయిదా వేయరాదని అన్నారు శ్రీ మాలవ్యా

కేంద్ర మంత్రి వ్రతిశా సమావేశంలో ప్రసంగిస్తూ బొగ్గు గనులను జాతీయం చేయాలని ప్రభుత్వం యిదివరలో ఆలోచించిందనీ కాని బొగ్గు పరిశ్రమకు, ప్రభుత్వానికి ప్రయోజనం కలుగదన్న భావంతో అట్టి చర్యకు సిద్ధపడ లేదని పేర్కొన్నారు.

దేశంలో ప్రస్తుతం ఎనిమిది వందల బొగ్గుగనులు ఉన్నాయనీ, అయితే వాటిలో సగానికి పైగా లాభదాయకంగా పని చేయడం లేదన్నారు. ఇటువంటి గనులలో బొగ్గు ఉత్పత్తికి విశేషమైన చిక్కులను ఎదుర్కొన వలసిఉంది బొగ్గు ఉత్పత్తిని పెంచడానికైతే యిట్టి గనులను ప్రభుత్వం జాతీయ మైనా దేయాలి లేదా వాటిలో ఒకే విధమైన పద్ధతిని ప్రవేశ పెట్టాలి ఇచ్చికంగా యిట్టి గనులను విలీనం చేయ వలసిందని ప్రయివేటు యజమానులను కోరారని వారు దీనికి సాధించని పక్షంలో ప్రభుత్వమే యీ విషయంలో చర్య తీసుకోవలసి ఉంటుందని శ్రీ మాలవ్యా పేర్కొన్నారు.

(పి టి ఐ)

బొగ్గుకు కొత్త ధరలు

—*—

రెండు వారాలలో ప్రకటన

కలకత్తా మే 20

సవరించ బడుతున్న బొగ్గు ధరలను వచ్చే రెండు వారాలలోగా ప్రకటిస్తారని కేంద్ర ప్రభుత్వంలో గనులు ఇంధనం శాఖల మంత్రి శ్రీ కె. డి. మాలవ్యా నిన్న యిక్కడ తెలియ చేశారు

మేలురకం సాధారకం బొగ్గు ధరల మధ్య వ్యత్యాసాన్ని పెంచడం ద్వారా ఎక్కువ గిరాకీలో ఉన్న మేలురకం సరకును ఉత్పత్తి చేసేందుకు ప్రోత్సాహం లభిస్తుందనీ బొగ్గు ధరలను సవరించడంలో యిదే ఉద్దేశ్యమని శ్రీ మాలవ్యా వ్రతిశా సమావేశంలో వివరించారు. బొగ్గు ఉత్పత్తి విషయమై పర్యవరచుకొన్న లక్ష్యాలను అధిగమించే విధంగా తగిన పరిస్థితులను కల్పించడానికి ఉత్పత్తిదారులకు యితర సౌకర్యాలు చూపిస్తే విషయమై ప్రభుత్వం పరిశీలిస్తున్నదనికూడా ఆయన చెప్పారు. దేశంలో పదికోట్ల టన్నుల బొగ్గు ఉత్పత్తి కావలసినదే ఉన్నదని పేర్కొంటూ వారు యీ లక్ష్యాన్ని సాధించిన పక్షంలో ప్రభుత్వం యథాశక్తి తోడ్పడగలదని తెలియచేశారు

బెంగాల్ లోబొగ్గుగనుల నిర్వాహణపై రాష్ట్ర ప్రభుత్వానికి సంపూర్ణాధికారాలను కలిగించే విషయం ప్రస్తావించి ముఖ్యమంత్రి డాక్టర్ బి సి రాయ్‌తో తాను యీ సమస్యపై చర్చలు జరుపుతున్నట్టు పేర్కొన్నారు

బెంగాల్ బీహార్ రాష్ట్రాలలోని బొగ్గుగనులలో విద్యుచ్ఛక్తి అవసరాలను ప్రస్తావించి రానున్న ఆరుమాసాల కాలంలో యీ విషయమై చాలా అభివృద్ధి పర్చడుతుందని చెప్పారు బొగ్గు గనులనుంచి వివిధప్రాంతాలకు రవాణా సౌకర్యాలకొరతను అధిగమించడానికి రోడ్డుద్వారాను - కాలువలద్వారాను బొగ్గురవాణాకు ప్రభుత్వం నిర్ణయించినదని అన్నారు ఈ సందర్భంలో రవాణా రైల్వేశాఖల సహకారంతో పరిత్యేకంగా బొగ్గురవాణాసంస్థను ప్రభుత్వం యిదివరకే ఏర్పరచిందని కూడా చెప్పారు

బొగ్గుపరిశ్రమకుగాను ప్రపంచ బ్యాంకు సమకూర్చిన విదేశీమారక ద్రవ్యంలో సగభాగానికి పైగా వినియోగించినట్లు ఒక ప్రశ్నకు సమాధానంగా తెలియచేశారు. (పి టి ఐ)

పైగాంలోరాత్రిక్లబ్బులు మూసివేత

పైగాం, మే 18

సాంఘికమైన వాట్యాలపేరట వ్యభిచారాలు ఎక్కువవుతున్నందున వాటిని నిషేధిస్తూ జాతీయఅసెంబ్లీ ఒక బిల్లును అమలులోపెట్టింది దాని ప్రకారం పైగాంలోని రాత్రిక్లబ్బులు మూసివేయబడతాయని తెలుస్తోంది.

అనిబిసి రంగస్థలనాట్యాలు అందాల పోటీలు మున్నగువాటికి యీ బిల్లు అనువర్తిస్తుంది. 18 సంవత్సరాలలోపు వున్న బాలుర పాగత్రాగడం త్రాగుడు వున్న వారిని శిక్షించడానికి కూడా యీ బిల్లు అమలులోవుంటుంది.

[పి. టి. ఐ]

"అణ్వస్త్ర యుద్ధం ఆత్మహత్యాసదృశం"

—:(o):—

కెన్నెడీకి కృశ్చేవ్ హెచ్చరిక

సోఫియా, మే 20

అణ్వస్త్రంతో సోవియట్ యూనియన్‌ను కబళించడానికి అమెరికా ప్రయత్నించిన పక్షంలో అది ఆత్మ హత్యే కాగలదని కృశ్చేవ్ నిన్నటి రోజు అధ్యక్షుడు కెన్నెడీని హెచ్చరించారు.

కృశ్చేవ్ వేలాది బల్గేరియన్ ప్రజల నుద్దేశించి ప్రసంగిస్తూ అధమం నీతో సమానంగా శక్తి మంతుడైన వ్యక్తిని బెదరించడం వివేక వంతమేనా అని ప్రశ్నించారు.

కొన్ని పరిస్థితులలో అమెరికా సోవియట్ యూనియన్‌పై మొదటి దెబ్బ తీయ గలదని కెన్నెడీ యిటీవల పేర్కొనినట్లు కృశ్చేవ్ అన్నారు

వెనుకటి అధ్యక్షుని అడుగుజాడల్లో బెదరింపులు ప్రారంభించారని కెన్నెడీపై కృశ్చేవ్ ఆరోపణ చేశారు తన మాటల ఉద్దేశ్యం అది కాదని చెప్పడానికి అమెరికా అధ్యక్షుడు ప్రయత్నించా డని. కాని ఒకసారి చేసిన ప్రకటన అదే అర్థంలో నిలిచి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

నగరం మధ్య ప్రాంతంలో పతాకాలతో అలంకరించ బడిన స్క్వేర్‌లో ఉత్సాహ పూరితులైన ప్రజల నుద్దేశించి కృశ్చేవ్ ప్రసంగిస్తూ అణ్వస్త్రాలతో పోటీ పడడమే కెన్నెడీ ప్రకటనకు అర్థంకాని పక్షంలో మొదటి దెబ్బఎవరు తీయాలన్న ప్రశ్నే ఉత్పన్నం కాదని చెప్పారు - కెన్నెడీ రష్యాపై యుద్ధం ప్రారంభిస్తే అత్యంత ఆధునికమైన ఆయుధా ఎదురు దెబ్బకు తట్టుకోలేక ఆయన ఆత్మహత్య చేసుకో గలడని కృశ్చేవ్ వ్యాఖ్యానించారు.(రాయిటర్)

తాడేపల్లి గూడెం మునిసిపల్ కౌన్సిల్

కోరంలేనందున సమావేశంవాయిదా

తాడేపల్లి గూడెం, 19

ఈనెల 16వ తేదీ జరగవలసిన తాడేపల్లి గూడెం పురపాలక సంఘ అత్యవసర సమావేశం కోరంలేనందున వాయిదా పడింది. మొత్తం 16 మంది సభ్యులలో ముగ్గురుమాత్రంహాజరైనారు సభ్యులు పురపాలక వ్యవహారాల పట్ల శ్రద్ధ చూపవలసిన అగత్యాన్ని కలెక్టరు పరిపాలనా నివేదికపై రిమార్కులలో నొక్కి చెప్పారు కూడా

వెనుకట పంచాయితీ బోర్డు హయాంలోనే పరిస్థితులు లాగున్నాయనీ, పట్టణం మునిసిపాలిటీగా మారినందున ఒక్క సమ్మల భారంతప్ప మరే మనశాస్త్రం ఒనగూరలేదని ప్రజలు కానిస్తున్నట్లు ఒక విలేకరి కౌన్సిలర్ శ్రీ వి. అప్పారావుతో చెప్పగా, వారందరినీ పత్రికలే చక్కదిద్ద వలసి ఉంటుందని ఆయన అన్నారు. (స్వ.వి.)

ఉపాధ్యాయుల పదవీ విరమణ వయస్సు

—*—

మంత్రి ప్రకటనపట సంఘ నాయకుని హర్షం

హైదరాబాదు, మే 19

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రోపాధ్యాయ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ హనుమన్ రావు అంజట్లి ఇట్లు ప్రకటిస్తున్నారు.

రాష్ట్రోపాధ్యాయ సంఘము వారిచే నెన్నాళ్ళనుండి యోరోరబడి బడినట్లు ఉపాధ్యాయుల పదవీ రమణ వయస్సును 55 నుండి 58 దాకా పొడిగిస్తూ రాష్ట్ర విద్యామంత్రిచే చేయబడ్డ ప్రకటనకు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘము కృతజ్ఞత తెలుపుతున్నది.

గత సంవత్సరము పదవీ విరమణ వయస్సును 55కు పెంచుతూ అదివ్రేస్కేలులో ఉన్నవారికి కాని అంతకు తక్కువ వారికి కాని వర్తింప చేసింది. ఆ ప్రభుత్వాజ్ఞలో ఈ సౌకర్యం ప్రస్తుతం ఒక్క సంవత్సరం కొలకే వర్తిస్తుందని తెలిపారు ఈ యాజ్ఞకు 31మార్చి 1962లో కాలదోషం పట్టింది ఈయాజ్ఞ గడువును ఒకటవ ఏప్రిల్ 1962 తరువాత కూడ పొడిగించాలని దీన్ని ప్రాథమిక, సెకండరీ మరియు అన్ని స్కేళ్ళ ఉపాధ్యాయుల కందరకూ వారి ఉద్యోగ విరమణ కాలాన్ని 58 సంవత్సరాల దాకా పెంచుతూ వర్తింప చేయాలని యూనియన్ ప్రభుత్వాన్ని అర్థించింది. మంత్రి ప్రకటనలోని విరమణ వయస్సును పొడిగిస్తూ తర్వాలోనే ఆజ్ఞలు జారీ చేయబడతాయని అని పెంటనే అమలులోనికి వస్తాయని" ఉన్న మాటలవల్ల అని ఒకటవ ఏప్రిల్ 1962నుండి గతసంవత్సరపుఆజ్ఞయొక్క తేదీ వెనువెంటనే అమలులోనికి రాదేమో అని భయం కలుగుతాంది. అదేవిధంగా ఈ ఉద్యోగ విరమణ వయస్సు ఏ తరగతికి చెందిన ఉపాధ్యాయులకు వర్తిస్తుందో తెలియుటలేదు.

అందువలన ఈ ఉద్యోగ విరమణ వయస్సును పొడిగించే సౌకర్యం అన్ని స్కేళ్ళలో నుండిన ఉపాధ్యాయులకందరకూ వర్తింప చేయాలనీ అది ఒకటవ ఏప్రిల్ 1962 నుండి అమలులోనికి వచ్చేలా చూడలనీ యూనియన్ విద్యా మంత్రిని ప్రార్థిస్తూ ఉన్నది.

కరువు భత్యాన్ని జీతాలలోకలిపి ఏర్పాటు చేసిన క్రొత్త స్కేళ్లు తత్రింది తెలంగాణా గ్రేడులకు సంబంధించినవి ఇంతవఱకూ చూపబడలేదు. 42-54, 54-99 1/2, 81-130 130-190,154-275, 280-345. ఈ గ్రేడులను పునఃపరిశీలించుటకై ప్రభుత్వానికి తమవంతే ప్రతిపాదనలు సమర్పింప బడ్డవి, శివమేవాడు జరిగిన స్టాఫ్ కౌన్సిలు సమావేశంలో యూనియన్ ప్రతినిధులతో సంప్రదించి ఈ సూచనలు పరిశీలింపబడగలవని అంగీకరింప బడ్డది. ఈ స్కేళ్లకు సంబంధించిన క్రొత్త రివైజు స్కేళ్ళను త్వరలో జారీచేసినచో తెలంగాణాలోని ఉపాధ్యాయుల దీర్ఘకాలిక న్యాయసమ్మతమైన కోర్కె తీర్చినట్లు కాగలదు.

మంత్రి ఈ విషయాన్ని ఇతరయూనియన్ కోర్కెలమాదయతో పరిశీలింతుగాక అని వేడు చున్నాము.

"సేనల తరలింపు నిప్పుతో చెలగాటమే"

—:(o):—

అమెరికాకు చైనా అధికార పత్రిక "పీపుల్స్ డెయిలీ" హెచ్చరిక

పెకింగ్, మే 20

థాయ్‌లెండ్‌కు సేనలను తరలించడం ద్వారా అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ నిప్పుతో చెలగాటమాడుతున్నాడని చైనా 'పీపుల్స్‌డైలీ' నిన్న హెచ్చరించింది.

ఈ విధంగానే నిప్పుతో చెలగాటాన్ని కొనసాగిస్తే తత్ఫలితాలను అమెరికా గుర్తిచవలసి ఉంటుందని మరోసారి హెచ్చరిస్తున్నారని పత్రిక పేర్కొన్నది

"ఆగ్నేయాసియా నుంచి అమెరికా దురాక్రమణ నుంచి తరమండి" అనే సంపాదకీయంలో పీపుల్స్ డైలీ"పై హెచ్చరికలు చేసింది.

"కమ్యూనిస్టు భూతానికి వ్యతిరేకంగా రక్షణగైకొనడం" అనేసాకుతో ఆగ్నేయాసియా రాజ్యాలపై తన ఆధిపత్యాన్ని వ్యక్తిపరిచుకోవడానికి అమెరికా బహుళాలంగా ప్రయత్నం చేస్తూనే ఉన్నదని ఈ పత్రిక ఆరోపించింది

"అమెరికా సైనిక దళాల ఆక్రమణలో ఉన్న థాయ్‌లెండ్‌కు మరే స్వాతంత్ర్య వ్యతిరేకాలున్నాయి? ప్రశాంతంగా జీవనం ఇంకెలా అక్కడ కొనసాగుతుంది" అని ఈవార్తా పత్రిక ప్రశ్నించింది

దక్షిణ వియత్నాం దక్షిణ కొరియాల వలెనే థాయ్‌లెండ్ కూడా త్వరలో అమెరికా వలస రాజ్యాంగా మారుతుందని ఈ పత్రిక జోస్యం చెప్పింది

థాయ్‌లెండ్‌లో అమెరికా యుద్ధ దళాలు రావడం "యావత్తు ఆగ్నేయాసియాపై దురాక్రమణ జరపేచర్య" అని ఈ పత్రిక పేర్కొన్నది ఈ విధమైన అమెరికా చర్య చైనా భద్రతకే ముప్పుఅని దానికి చైనా ప్రజలు మిన్నకుండరనీ హెచ్చరించింది.

(పి. టి. ఐ.)

మంత్రులపర్యటనలు

విద్యుచ్ఛక్తి నీటిపారుదల శాఖల మంత్రి శ్రీ ఎ సి. సుబ్బారెడ్డి మే 22వ తేదీ సాయంత్రం 7-35 గంటలకు నెల్లూరు బయలు దేరి వెడతారు. ఆయన తిరుమల, మల్కిపురం, శ్రీకాకుళం, కళింగ, పొదలకూరు తెనాలి కొల్లిపర విజయవాడ ఖమ్మం, గోసవీడు మదిర ఇల్లూరుపలో పర్యటించి మే 31వతేదీ సాయంత్రం 7గంటలకు హైదరాబాదు తిరిగి వస్తారు

కేంద్ర ఆరోగ్యమంత్రి డాక్టర్ సుశీలాబాయర్ మే 23వ తేదీ ఉదయం 9-25 గంటలకు ఢిల్లీ నుంచి హైదరాబాదుకు విమానంలో వస్తారు అమె 27వ తేదీ ఉదయం 10-15 గంటలకు బెంగుళూరు బయలుదేరుతారు. ఆమె హైదరాబాదులో వున్నప్పుడు 'న్యూట్రిషన్ రిసెర్చ్ లేబొరేటరీ'ని సందర్శించి 26వ తేదీ సాయంత్రం 3గంటలకు రాష్ట్ర ఆరోగ్యమంత్రి సంప్రదింపులు జరుపుతారు.

దేవాదాయ శాఖలమంత్రి శ్రీమతి టి. యస్ సదాలక్ష్మి మే 24వ తేదీ మధ్యాహ్నం 3-30 గంటలకు హైదరాబాదులో బయలుదేరి విసుకొండి కోడూరు కొండ గుంటూరు కర్నూలు శ్రీశైలం లకు వెళ్లి మే 31వ తేదీ సాయంత్రం 7గంటలకు హైదరాబాదు తిరిగి వస్తారు,

రెవిన్యూ బకాయిలు, తక్కావీ రుణాల వసూళ్ళు

—*—

గ్రామ ఉద్యోగస్తులకు ప్ర

కాశ్మీర్ సమస్యను భద్రతా మండలి పరిష్కరించకపోతే...

విమోచనోద్యమం ప్రారంభిస్తామని "ముస్లిం మహాసభ" బెదరింపు

రావల్పిండి, మే 20

కాశ్మీర్ సమస్య పరిష్కారంలో భద్రతా మండలి విఫలమయ్యే పక్షంలో కాశ్మీరు విమోచనోద్యమం ప్రారంభించవలసిన పరిస్థితి ఏర్పడుతుందని అఖిల జమ్మూ కాశ్మీర్ ముస్లిం మహాసభ నిన్న ఒక ప్రకటన చేసింది.

ఏ క్షణంలోనైనా యుద్ధం సంభవించే ఉద్రిక్త పరిస్థితి చర్చ సమయంలో కొన్ని రాజ్యాలు కల్పించాయని ఈ ప్రకటనలో పేర్కొన్నబడింది.

రెండు రోజుల పాటు జరిగే ఈ ముస్లిం సమావేశం నిన్న మిర్‌పూర్ వద్ద ప్రారంభమైంది. కాశ్మీర్ విమోచనోద్యమం అనే దానిపై ఈ సమావేశంలో ఒక నిర్ణయానికి రావచ్చని తెలుస్తున్నది.

ఈ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ యుద్ధ విరమణ ఉల్లంఘనోద్యమాన్ని ఎప్పుడు ప్రారంభించేదీ త్వరలోనే ప్రకటించ గలనని అఖిల జమ్మూ కాశ్మీర్ ముస్లిం మహాసభ అధ్యక్షుడు చౌదరి గులామ్ అబ్బాస్ అన్నారు.

యుద్ధ విరమణ రేఖను ఉల్లంఘించడానికి 1958లోనే పాకిస్తాన్ ప్రభుత్వం తనకు అనుమతి ఇచ్చిఉంటే ఈ పాటికల్ల చరిత్ర గతి మారిపోయి ఉండేదని గులాం అబ్బాస్ అన్నారు.

యుద్ధవిరమణ రేఖ ఉల్లంఘనోద్యమాన్ని 1958 లో ప్రారంభించినప్పుడు పాకిస్తాన్ రక్షణ చట్టంక్రింద కరాచి ప్రభుత్వంవారిని నిర్బంధించిన విషయం పాఠకులకు విదితమే.

ఈ ఉద్యమానికి ప్రస్తుత ప్రభుత్వం అడ్డు రాదనే జామూ ఆశిస్తున్నట్టు గులాం అబ్బాస్ అన్నారు.

(పి. టి. ఐ.)

ఇండియాలో వైద్య పరిశోధనల పురోగతి

వాషింగ్టన్‌లో వెల్లూరు ఆస్పత్రి డైరెక్టర్ వివరణ

వాషింగ్టన్, మే 19

"ఇండియాలో వైద్య పరిశోధనలు త్వరత్వరగా హెచ్చుతున్నాయి. ఈ పరిశోధనల్లో ఇప్పుడెంతో అభివృద్ధి ఉన్నది" అని వెల్లూరు క్రిస్టియన్ మెడికల్ కాలేజీ, హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ జాన్ స్టెన్సర్ కేర్నన్ అభిప్రాయం, వెలిబుచ్చారు.

అమెరికాలో ఆరునెలలు పర్యటన ప్రారంభించిన డాక్టర్ కేర్నన్ మంగళవారం (మే 18) ఉదయం ప్రెసిడెంటు కెనెడీ సొంత వైద్యులగు డాక్టర్ జానెట్ ట్రావెల్‌ని కలుసుకొని వెల్లూరులో తాను జరుపుతున్న కృషిని గురించి వివరించారు పిరిడ్డరూ కాన్నెల్ యూనివర్సిటీ వైద్య కళాశాలలో కలిసి చదువుకొన్న సహాధ్యాయులు

డాక్టర్ కేర్నన్ మొదట 1929లో సతీ సమేతంగా ఇండియా వెళ్ళారు అయన ఇక్కడ విశేషార్థంతో మాట్లాడుతూ "వైద్య రంగంలో ఇండియా ప్రభుత్వం గొప్ప కృషి చేసింది" అని చెప్పారు.

"ఇండియాకు స్వాతంత్ర్యం వచ్చే నాటికి దేశంలో 20 వైద్య కళాశాలలు మాత్రమే ఉన్నాయి ఇప్పుడు 86 ఉన్నవి.

పట్టుల గ్రేయిసింగు కాలేజీల సంఖ్య కూడా పెరిగింది అని చెప్పారాయన.

వెల్లూరులో వైద్య పరిశోధనలకు అభిస్తున్న అమెరికన్ సహాయం గురించి చెబుతూ డాక్టర్ కేర్నన్ "అమెరికాలోని జాతీయ ప్రజారోగ్య సంస్థలు మాతో సహకార కృషి జరుపుతున్నవి అమెరికన్ పి ఎల్ 480 నిధులుకూడా ఉపయోగించబడుతున్నవి" అన్నారు

ఈ సహకార కార్యక్రమాలలో అనిటివారిని పనికివచ్చేట్టు చేసి పరిశోధనా బాలలకు చెవుడురావటికి గల కారణాల పరిశోధనా మాటలు సరిగా జానివారికి నిదర్శనాలు సాధన చేయించటం "వ్యాపియోర్కర్" నాసిగా పుట్టిన పిల్లలో లోపాలను గురించి పరిశోధన వగైరా ఉన్నవని ఆయన చెప్పారు

వెల్లూరు వైద్య కళాశాల ఆస్పత్రి పట్ల అంతర్జాతీయ సహాయ సహకారాలు ఎంతగా లభిస్తున్నది తెలుసుకొనటానికి ఒకప్రముఖ రాష్ట్రపు కరణాన్ని నిపుణుడు డాక్టర్ జాక్ హ్యూనృత్తాంతం మంచి ఉదాహరణం అంటూ వెల్లడించారు. "డాక్టర్ హ్యూ సొంతంగా పరికరాలు తీసుకువచ్చి మైక్రో బ్రోన్ చ్రింద దేవి సున్నితమైన దెవి ఆపరేషన్లు విషయంలో మా డాక్టర్లకు శిక్షణ ఇచ్చారు" అని డాక్టర్ హ్యూ కాక పోకలకు తన ఖర్చులు తానే భరించుకొనటమే గాక తాను తెచ్చిన పరికరాలను వెల్లూరు ఆస్పత్రికి బహుకరించారని డాక్టర్ కేర్నన్ చెప్పారు

కేర్నన్ దంపతులు మే 8న అమెరికా వచ్చారు నవంబరులో తిరిగి వెల్లూరు వెళుతారు

శాసన సభ్యుడు ఫెర్నాండజ్‌కు 'పెర్సిస్' లో సన్మానం

నీలిగిరి, మే 20

శాసన సభకు తిరిగి రామి నేట చేయబడిన సందర్భంలో వారి గౌరవార్థం పెరిసస్ హోటల్ లో సన్మానం జరిగింది ఉత్సవానికి అఖిల భారత ఆంగ్లో ఇండియన్ అసోసియేషన్ అధ్యక్షులు యి. ఎడ్వర్డ్స్ అధ్యక్షత వహించారు నీలిగిరి జాతీయ యూనిట్ అధ్యక్షుడు అలివన్ అతిథులకు స్వాగతం తెలుపుతూ రాష్ట్ర సంఘ అధ్యక్షుడుగా శ్రీ పి ఫెర్నాండజ్ ఆంగ్లో ఇండియన్లకు చాలా సేవచేశారని అన్నారు

శాసన పక్షలో స్థానాలు పోటాయించటంలో తమకుకూడా తగు ప్రాతినిధ్యం యిచ్చినందుకు ప్రభుత్వాన్ని కూడా వారు అభినందించారు ఆంగ్లో ఇండియన్లందరికీ శ్రీ పి ఫెర్నాండజ్ పై మిక్కిలి అభిమానము కలదని కూడా వారు తెలిపారు.

తనను సన్మానించిన వారికి కృతజ్ఞతలు తెలుపుతూ, వారికి తనపై ప్రేమ విశ్వాసం ఉన్నందుకు సంతోషాన్ని వెలిబుచ్చుతూ, వారి పురోభివృద్ధికి కృషి చేస్తానని శ్రీ పి ఫెర్నాండజ్ వాగ్దానం చేశారు

అన్ని రంగాలలో ఆంగ్లో ఇండియన్లకు తగు ప్రాతినిధ్యం యివ్వబడిందనీ, వారి వివిధ ఉన్నత పదవులను అలంకరించి ఉన్నారని అంటూ విద్యారంగంలో మాత్రం ఆంగ్లో ఇండియన్లు వెనుకపడి ఉన్నారని శ్రీ పి ఫెర్నాండజ్ అన్నారు.

కార్యదర్శి శ్రీ మల్లిస్ కృతజ్ఞతలు తెలిపారు.

జాతీయభాషలలో సాహిత్యం

ఒకేరకంగా ఉండాలి

శ్రీ హుమాయూన్ కబీర్ అభిభాషణ

మద్రాసు, మే 20

భారతీయ భాషలన్నిటిలో ఒకేరకమైన రచనలు వెలువడవలసిన అగత్యం కలదని కేంద్రప్రభుత్వంలో శాస్త్ర పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ హుమయూన్ కబీర్ నిన్న యిక్కడ అభిభాషించారు.

వెరాణేతిహాసాలు మతసంబంధమైన రచనలు తప్పించి ఒక ప్రాంతంలోని కావ్యాలు-వ్యాసగారచనలు రెండవ ప్రాంతం వారికి తెలియడం లేదని సాహిత్యవస్తువులు ఉత్పత్తిలో వృద్ధి సంమాల అభివృద్ధికై ఏర్పాటైనవర్సిటీ గోష్ఠిని శ్రీ కబీర్ ప్రారంభోత్సవం జరుగుతూ చెప్పారు

సమితి విద్యాశాస్త్ర సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో మద్రాసు దక్షిణ భాషా పుస్తక ప్రచురణ సంస్థ నిర్వహించిన యీ గోష్ఠి పదిరోజులపాటు జరుగుతుంది.

వివిధ భాషలలోని రచనలను దక్షిణాది భాషలుగు భాషలలోకి అనువదించడానికై దక్షిణభాషా పుస్తక ప్రచురణ సంస్థ చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. ఇట్టి అనుకూలాలు దేశ ఐక్యతకు దోహదం కల్పించటమేకాక, ఒక ప్రాంతంవారి సంస్కృతిని రచనలను మరొక ప్రాంతం ప్రజలు అర్థం చేసుకొనడంలో తోడ్పడగలవని చెప్పారు.

వివిధ ప్రాంతాల మధ్య వెలకొన్న విభేదాలు వీటిద్వారా తొలగుతాయని అన్నారు కొన్ని రచనలలో తలెత్తుతున్న విభేద మనస్తత్వం పట్ల విచారం ప్రకటించి, రచనల నిజమైన ప్రయోజనం స్థానికంగాను, జాతీయంగాను అంతర్జాతీయంగాను ఉద్దేశ్యపూర్వాన్ని ప్రతిబింబింప చేయాలని చెప్పారు

కేంద్రప్రభుత్వంలో కృష్ణకాశనగర్ వద్ద ఒక శిబిరాన్ని ఏర్పాటు చేస్తుందని రెండుమూడు వారాలపాటు అక్కడ గడిపేందుకై వివిధ ప్రాంతాలనుంచి రచయితలను ఆహ్వానిస్తారని శ్రీ కబీర్ తెలియజేశారు అక్కడ ఒకనిర్దిష్ట కార్యక్రమం అంటూ లేకపోయినా రచయితలు తమ మధ్య చర్చలు సాగించవచ్చునని అన్నారు

పుస్తకాలను సరళమైన ధరలకు ప్రజలకు అందజేసే పక్షంలో దక్షిణ భాషాపుస్తక ప్రచురణ సంస్థ తలపెట్టిన అనువాద కార్యక్రమానికి అవుతున్న ఖర్చులో సగభాగం మరకు తనమంత్రిత్వశాఖ ఆర్థిక సహాయం చేయకలదని శ్రీ కబీర్ హామీ యిచ్చారు.

(పి. టి. ఐ)

విద్యుదుత్పాదక యంత్రాలకు విదేశ మారకం సేకరణ

న్యూఢిల్లీ, మే 18

ఆంధ్రప్రదేశ్, మైసూరు రాష్ట్రాలలోనూ దామోదరలోయ కార్పొరేషను-పశ్చిమ బెంగాలు-బీహారు ప్రాంతాలలోనూ విద్యుత్తుకొరతను తీర్చేందుకు ఒక్కొక్కటి 10 వేల కిలోవాట్ల విద్యుత్తును జనింప చేయగల విద్యుదుత్పాదక యంత్రాలను ఖరీదు చేసేందుకు అవసరం కాగల విదేశ మారక ద్రవ్యం సమకూర్చేందుకు భారత ప్రభుత్వం సర్వవిధాల యత్నిస్తోంది

తృతీయ ప్రణాళికలో చేర్చిన లేదా యిదివరకే మంజూరు చేసిన విద్యుత్ పథకాలకుతోడు యీ విద్యుదుత్పాదక యంత్రాలు నెలకొల్పబడతాయి ఇవి పని ప్రారంభించడానికి తొమ్మిది నెలల నుంచి ఒక ఏడాది వరకూ పడుతుంది

నిన్న సాయంత్రం యిక్కడ జరిగిన కేంద్ర ఆరిగేషన్, విద్యుచ్ఛక్తి ఇష్టాగోష్ఠి సంప్రతింపుల సంఘం సమావేశంలో యీ విషయం తెలియ జేశారు. ఆ శాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. వి అలగేసన్ యీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఈ సమావేశానికి హాజరైన వారిలో ఆ మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ ఎమ్. ఆర్ సచిదేవ్ హార్టికల్చరి కార్యదర్శి శ్రీ ఎస్ అహమద్ మెహ్దా ఆ మంత్రిత్వ శాఖ కేంద్రజల విద్యుచ్ఛక్తి సంస్థల ఉన్నతోద్యోగులూ.

పార్లమెంటు సభ్యులూ వున్నారు.

ఆంధ్రప్రదేశ్ లో 1965 వ సంవత్సరం ఆఖరుకు అనేక విద్యుత్ పథకాలు పని ప్రారంభిస్తామని కూడా యీ సమావేశంలో తెలియ జేశారు. వాటిలో నెల్లూరు విద్యుత్ పథకం 1963 వ సంవత్సరం ఆఖరు కూ కొత్తగూడెం రామగుండం విద్యుత్ పథకాలు 1965వ సంవత్సరం ఆఖరు కూ పూర్తి అవుతాయి.

జరుగుతున్న ప్రణాళికా కాలం ఆఖరుకు మొత్తం 20 వేల గ్రామాలకు విద్యుద్దీప సౌకర్యం కల్పించ బడుతుంది అందుకు యించుమించు రు 105 కోట్లు ఖర్చు అవుతుంది.

బడిపిల్లలకుమధ్యాహ్నం భోజనం

నెల్లూరు, మే 20

బడిపిల్లలకు మధ్యాహ్నం భోజన పథకం అమలుపరిచే విషయానికి ఒక ప్రతిపాదనను ఆంధ్రప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలియవచ్చింది అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో విద్యార్థులకు దీనిని ఏర్పాటు చేసేందుకు కేర్ప్డ్ ఒక పథకం యీలోగా పూర్తయింది. ఇందుకుగాను రు 1 000 000) వ్యయం అయితుంది. (సర్వెన్)

యువజన సంఘేమ సంఘంచే సంజీవరెడ్డి జన్మదినోత్సవం

హైదరాబాదు మే 20

నిన్నటి ఉదయం, ఆంధ్రప్రదేశ్ యువజన సంఘేమ సంఘపు సమావేశంలో, ముఖ్యమంత్రి శ్రీనీలం సంజీవరెడ్డి 60 వ జన్మదినోత్సవం ఎంతో ఉత్సాహంతో జరుపబడ్డది

"డాక్టరు సంజీవరెడ్డి జీవితం యువకుల అదర్శమై యుండాలి" అని ఆ సమావేశాని కధ్యక్షత వహించిన శ్రీ కె. ఎం. జాన్ గారన్నారు

శ్రీ సంజీవరెడ్డి జన్మదినోత్సవాలు 1963 లో తెలంగాణమంతటా ఒక వారంరోజా జరపబడాలని నిర్ణయించబడ్డది. (ఎ.ఎన్.ఎన్.)

ఫోర్డ్ మర నాగళ్ళ క్రొత్త ఫ్యాక్టరీ

లండన్ మే 20

యిక్కడికి సమీపంగా ఫోర్డ్ ట్రాక్టర్ గూంఫీ వారు జేసిల్ డన్‌లో యిదివాళ్ళ ప్రధాన కార్యస్థానం-ఒకక్రొత్త కర్మాగారాన్ని నిర్మిస్తున్నది 196 నాటికి యీ ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తయితే ఒకేచోట యీ గ్రూప్ ఎలాంటి పక్కిలో నిర్మాణం చెయ్యాలో, యింజనిరింగ్, ఉత్పత్తి సరిపాలన మొదలైన విషయాలను గూర్చి బాగా పని చెయ్యగలుగుతుంది దీనికి రు 10 000 000ల వ్యయం అవుతుంది వర్తమాన సంవత్సరపు మొదటి మూడుమాసాల్లో ఈ గ్రూప్ వారి ట్రాక్టర్ల అమ్మకం విదేశాల్లోకంటా ఫ్రాన్సుకు జాస్తిగా అయింది. అమెరికా సంయుక్త రాష్ట్రాలకు, ఫిన్లాండ్‌లకు కూడా జాస్తిగా అమ్మకం జరిగింది. (సర్వెన్)

ప్రబోధంద్వారా మద్యనిషేధం

పోలీసు నిర్బంధంకన ప్రయోజనకరం

శ్రీమన్నారాయణ ప్రకటన

ఇందూర్, మే 20

వివిధరాష్ట్రాలలో మద్యనిషేధాన్ని అమలుజరుపటంలోగల సాధక బాధకాలను ప్లానింగ్ కమీషన్ తున్నంగా పరిశీలిస్తున్నవని ప్రస్తుతం ఉన్న కొరతలను క్రమక్రమేణా రూపుమాపే ఉద్దేశ్యంలో దర్యాగైకొనబడుతున్నదని కమీషనుసభ్యుడు శ్రీశ్రీమన్నారాయణ నేడు తెలియజేశారు

జలప్రయోగంతో మద్యపాన నిషేధాన్ని అమలుజరపడంకన్న మానవత్వపు విలువలతో సమంజసమైన పద్ధతులతోనే ఈ సమస్య పరిష్కారాలని కమీషన్ ఉద్దేశపడుతున్న దనికూడా ఈయన పేర్కొన్నారు

శ్రీ శ్రీమన్నారాయణ మద్యప్రదేశ్ మద్యనిషేధ సమస్యను ప్రారంభిస్తూ పై విషయాలను వెల్లడించారు.

తృతీయ ప్రణాళికా కాలంలో కొండజాతి ప్రాంతాలకైనా పోలీసు జలప్రయోగం లేకుండా సమంజసమైన పద్ధతుల ద్వారా మద్యనిషేధాన్ని అమలు జరపాలని కమీషన్ ఆలోచిస్తున్నదని వారు అన్నారు

సంవత్సరం సంవత్సరానికి మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టడంవలన రాష్ట్రాలకు వాటిల్లే నష్టంలో సగభాగం కేంద్రప్రభుత్వం భరించటానికి సిద్ధంగా ఉన్నది. ఒక నిర్ణీత పద్ధతిలో మద్యనిషేధ కార్యక్రమాన్ని చేపట్టినవారికి ఆర్థిక సహాయం చేసేందుకు కేంద్రం 60 లక్షల రూపాయలను ప్రత్యేకించినదని కూడా వీరు తెలియచేశారు

కాపురాలు గురించి మాట్లాడుతూ ప్రయోగాత్మక విధానంగా కొన్ని కొత్తపద్ధతులను ఆలోచించి ఆ పద్ధతులను తగు రీతిలో వర్తింపజేసి వానిని నియంత్రిలింపవచ్చునని శ్రీనారాయణఅభిప్రాయ పడినారు.

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బి ఎ మండోలి అధ్యక్షత వహించి ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ గంగా శాల్ అనేక మంది పార్లమెంటు సభ్యులు శాసన సభ్యులు, చాదాపు రెండువందల మంది ప్రతినిధులు సాంఘిక సేవకులు పాల్గొన్నారు.

శ్రీ మండోలీ ప్రసంగం

అమలు జరుగాలనే తన ప్రభుత్వం సంకల్పించినప్పటికీ ఒక చట్టాన్ని రూపొందించి నిషేధాన్ని అమలు జరుపడానికి తమ మనుఖంగా లేనని శ్రీ మండోలీ అధ్యక్షోపన్యాసంలో పేర్కొన్నారు యప్పటివరకే మద్యనిషేధం కొన్ని జిల్లాలలో అమలులో ఉన్నదని మిగతా జిల్లాలకుకూడా సక్రమంగా యిది వర్తింప జేయబడుతుందనికూడా ముఖ్యమంత్రి శ్రీమండోలీ తెలియజేశారు.

రాష్ట్రంలో మద్యనిషేధోద్యమాన్ని పటిష్టం చేసేందుకు మధ్యప్రదేశ్ మద్యనిషేధ సదస్సుకు రాష్ట్ర ప్రభుత్వం 1 500 రూపాయలను సహాయంచేసిందనీ కూడా వారు వెల్లడించారు

కార్మికవర్గాలలో త్రాగుడువలన సంభవించే అనర్థాలను రూపుమాపేందుకు నిర్ణీతమైన సమంజసపద్ధతులను అవలంబించాల్సిన ఆవశ్యకతను గురించి అంతకుపూర్వము మాట్లాడిన కార్మికసంఘ నాయకుడు శ్రీ రామసింగ్ భాయ్ అన్నారు.

పంచాయితీ రాజీసంస్థలు రాజకీయాలకు అతీతంగాఉండాలి

పంచాయతీ రాజీసంస్థలు రాజకీయాలకు అతీతంగా ఉండాలని రాజకీయ పక్షాలన్నిటికలిసి గ్రామపంచాయితీలకు పంచాయితీసమితులకు జిల్లాపరిషత్తులకు పార్టీ అధికారఅభ్యర్థులను కాక అందరికీ ఆమోదముఖ్యమైనఅభ్యర్థులను నిలపాలని శ్రీ శ్రీమన్నారాయణ సూచించారు స్థానిక అభ్యాసమండలి పథకాన ఏర్పాటైన సమావేశంలో తృతీయప్రణాళికలో గ్రామీణ పునర్నిర్మాణం" అన్న అంశముపై ప్రసంగిస్తూ పంచాయతీసంస్థలను రాజకీయాలకు అతీతంగా ఉంచేందుకు చట్టాన్ని రూపొందించినా యిబ్బందేమీ ఉండదని తను భావిస్తున్నట్టు తెలిపారు

ఒకవేళ పార్లమెంటరీ ప్రజాస్వామ్య విధానాలకు గ్రామపంచాయతీలకు వర్తింపజేసిన యెడల 51 శాతం ప్రజాసమితులు సమాజలక్ష్యాల ఆచరణకు అలవాటుపడుతారని శ్రీ నారాయణ అన్నారు అక్కడకూడా అధికార పార్టీలు ప్రతిపక్షాలుఉంటే, అన్ని విషయాలమీద రెండురకాల అభిప్రాయాలుఉంటే అని సక్రమంగా వివరిస్తావని శ్రీశ్రీమన్నారాయణ మాంచారు.

[పి. టి ఐ]

ప్రభుత్వబస్సులపై పన్నుల హెచ్చింపు

మునిసిపల్ కార్పొరేషను నిర్ణయం

హైదరాబాదు, మే 20

పట్టణంలో నడపబడుచున్న రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ బస్సులపై పన్నును మునిసిపల్ కార్పొరేషనువారు పెచ్చించినట్లు తెలుస్తున్నది.

డబుల్ డెక్ బస్సులకు ఇదివరలో రు. 280/- లు మామూలుబస్సుకు రు. 145-/ లు పన్నుఉండేది. ఇప్పుడు డబుల్ డెక్కుకి రు. 600/- లు మామూలు బస్సుకి రు. 300/- లు పన్ను వేయాలని పై పన్ను మార్కటంకు సమావేశంలో నిర్ణయించారు.

దీనివలన మునిసిపల్ కార్పొరేషను కొంత కాబడి హెచ్చుతుంది

(ఎ. ఎన్. ఎన్)

టునీషియా మే 18

అల్జీరియా జాతీయ సైనిక పటాలాలు ప్రెంచిదళాలు తుట్టుడించిన అల్జీరియా సైనికుడి సరిహద్దు ప్రాంతంలో గతరాత్రి ఘోరమైన సంఘటనలు జరిగాయని అల్జీరియా ప్రజాప్రభుత్వ సమాచార మంత్రిత్వ శాఖ తెలియ జేసింది.

ఆర్తత్రాణ పరాయణుడు

నెహ్రూ కుమెరపెట్టుకొన్న బాలికకు గుండాలనుంచి విముక్తి

సింగూర్, మే 19

ఒక అమ్మాయి కాన్పూరులో చదువుకోడానికి స్కూలుకి వెడుతూండగా కొంత మంది దుండగీలు ఆమెను ఎత్తుకు పోయారు ఈ సంఘటన 1958 సంవత్సరంలో జరిగింది.

ఆ దుండగీలు ఆ అమ్మాయిని ఒకరికి అమ్మేసారు వాళ్లు యింకొకళ్ళకి అమ్మేసారు. అంతే రెండు నేలలు మారింది. ఆ విధంగా మారి మారి అలరికి వంజాబు రాష్ట్రంలో సంగ్రూరు జిల్లాలో ఒక పల్లెటూరు చేరుకుంది.

ఆ అమ్మాయి వయస్సు యిప్పుడు 20 సంవత్సరాలు

ఒకరోజున ఆలోచించి తన విషాధ గాదను వివరిస్తూ ప్రధాని నెహ్రూకు ఉత్తరం వ్రాసింది శ్రీ నెహ్రూకు ఒకవు త్తరంబ్రాసి పంపడంలో అమ్మాయి చాలా జాగ్రత్తవహించింది

ఆ వుత్తరం అందినవెంటనే దానిని పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్ సింగ్ కైరాన్‌కు ప్రధాని పంపారు.

పోలీసు వెంటనే ఆ అమ్మాయిని వెతకడంకోసం నిన్న దాడులుజరపగా అతరికి ఆ అమ్మాయి దొరికింది. [పి.టి ఐ]

నగరంలో లఘుపారిశ్రామిక వేత్తల సంఘం ఏర్పాటు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, మే 20

చిన్నతరగతి పారిశ్రామికులు నిన్న ఇక్కడ సమావేశమై ఒక సంఘాన్ని స్థాపించారు

దిశేషనల్ స్మాల్ స్కేల్స్ ఇండస్ట్రీస్ యస్లాయిస్సీ అసోసియేషన్ అనుపేరుతో స్థాపించబడిన సంఘానికి శాసనమండలి సభ్యుడు హైదరాబాదు జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ మామిడి జోజిరెడ్డి అధ్యక్షులుగా ఎన్నికైనారు. సమావేశానికి శ్రీ బుజ్జం నరసింలు అధ్యక్షత వహించారు

దీనిపై సభ్యులతో కార్యవర్గం ఏర్పడింది సయ్యద్ అబ్బాస్ అలీ ఉపాధ్యక్షులు ఎ ఆర్. వీరాస్వామి ప్రధాన కార్యదర్శి టి. ఆర్. నరసింలు కోశాధికారి. యస్. రామలింగం సహాయ కార్యదర్శి. వీరు కాక మరొక పదిమంది నిర్వాహక వర్గసభ్యులు ఎన్నికైనారు

"ఈ తరంవారిలో మహనీయవ్యక్తి"

శ్రీ నెహ్రూను కీర్తిస్తూ సింగపూర్ ప్రధాని ప్రకటన

సింగపూర్, మే 20

ప్రధానిమంత్రి శ్రీ నెహ్రూ ఈ యుగంలో ఒక మహాపురుషుడని సింగపూర్ ప్రధాని వీ-కున్- యీ అభివర్ణించారు.

ఇటీవల తన ఢిల్లీ పర్యటనను గురించి బ్రిటిష్ ప్రసారసంస్థ రిపోర్టుచేసిన ఈరోజు సింగపూర్ ఆకాశవాణిమండి విడుదల చేసిన ప్రకటనలో భారతదేశంలో విప్లవాన్ని లేవనెత్తిన కొందరు ప్రముఖులిలో శ్రీ నెహ్రూ ఒకరని శ్రీ వీ-కున్-యీ పేర్కొన్నారు.

భారతదేశం నూతనంగా స్వాతంత్ర్యాన్ని పొందిన తరువాత చారిత్రక మూలకల్పన ఇవ్వవలసిన క్లిష్ట సమయంలో శ్రీ నెహ్రూ నాయకత్వం వహించారని కూడా సింగపూర్ ప్రధాని పేర్కొన్నారు

హరి నాయకత్వాన ప్రజలలో హరికున్న అపార గౌరవంవల్ల దేశంలో అనేక తెగలు జాతులు, తులాలు భాషలు ఉన్నప్పటికీ భారతదేశం ఐక్యతగా ఉన్నదని సింగపూర్ ప్రధాని అన్నారు

యంత్రయుగంవైపు భారతదేశం మారుతున్నప్పుడు ప్రశంసనీయమైనదని కూడా వీరు పేర్కొన్నారు.

తృతీయ ప్రణాళికక్రింద భారతదేశం ఉక్కు కర్మాగారాలను భారీ విద్యుత్ కేంద్రాలనుకలకొల్పుతున్నవని కూడా ఈయన అన్నారు.

మలయాను గురించి భారత ప్రధాని పూర్తిగా ఎరుగుదురనీ అందువలనే గత సంవత్సరం డిసెంబరులోయాంగ్ ప్రతినిధి వర్గం భారతదేశం దర్శించినప్పుడు రాష్ట్రపతి [అప్పటి ఉపరాష్ట్రపతి] ఆతిథ్యచవ లభించినదని కూడా ఈయన పేర్కొన్నారు

(రాయిటర్)

తిరుపతి ప్రాంతంలో అధిక వర్షాలు

గూడూరు, మే 20

వాన్లాలు యీ నెల 15 నుంచి విపరీతంగా కురియడం వలన యిక్కడకు పదుమైళ్ల దూరంలో వెంకటగిరి, తిరుపతి రోడ్డులో వున్న కాల్వకలువ పదిపొంగడం వలన. వెంకటగిరి. తిరుపతి రోడ్డు ప్రయాణాలు ఆగిపోయాయి. వానియిక్కడ నుంచి బాయడు పేట మీదుగా తిరుపతి ప్రయాణానికి అత్యంతరం కలుగలేదు. (స్వ వి.)

పాకిస్తాన్ వైనక విదేశ హస్తం

జాతీయ కాశ్మీర్ సంఘటన సమావేశం నిరసన

హైదరాబాదు మే 20

ఒక సామ్రాజ్యదేశంచేత కాశ్మీర్ సమస్యను భద్రతాసమితి యెదుటికి తెస్తుటకై చేయబడే ప్రయత్నాలను వేపనల్ కాశ్మీర్ ఫ్రంటు నిన్న తగు ఒక సమావేశంలో తమనిరోధాన్ని తెలియ పరచింది.

భద్రతాసమితియొక్క పునస్సమావేశం ఆకస్మికంకాదని యు, భారతదేశం నిస్పక్ష స్వతంత్రదేశంగా అభివృద్ధికి వచ్చుట గిట్టనివారికి చేయబడినకుట్ట అని అభివర్ణించి స్వతంత్రదేశాలని పిలువబడేవారు దురాక్రమణనూ జానిపత్యాన్ని బలపఱచేందుకు ముందుకువచ్చాలని ప్రకటన తీర్మానంలో పేర్కొన్నది

ఫ్రంటు ప్రధానకార్యదర్శి ఎం. ఎం. పోపింకు ఈ తీర్మానపుప్రతులను విదేశాంగశాఖామంత్రిత్వశాఖద్వారా అన్ని దౌత్యవర్గాలకూ బహిర్గతపరచాలని తీర్మానించారు.

కార్మిక సంఘాలు పలనే తమకు కూడా ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకొని, దానిద్వారా ప్రభుత్వానికి విన్నపాలు తెలిపేందుకు ప్రయత్నించాలనే తీర్మానం చేసారు.

* * *

జాతీయ సమైక్యతా పరిరక్షణ సంస్థవారు తిలక్ రోడ్డులోఉన్న ఆంధ్రసారస్వత పరిషత్తు ఆవరణలో యీ నెల 22వ తేది బుద్ధజయంతి ఉత్సవం జరుగుతుంది

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ప్రారంభోత్సవం చేస్తారు

శ్రీ డి డి ఇటాలియా అధ్యక్షత వహిస్తారు

మంత్రులు ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య పి వి నరసింహారావు శ్రీమతి టి ఎస్ సదాలక్ష్మి మున్నగువారు మాట్లాడుతారు

* * *

అనంపురా శ్రీ అలి చేతివేమల ప్రదర్శన సందర్భంలో రేపు సాయంకాలం రెండుగంటలకు అజాంపురా కాలిల మిడిల్ స్కూలులో కార్మికమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ఉపన్యసిస్తారు.

రాజధాని వార్తలు

హైదరాబాదు మే 20

వ్యవసాయ శాఖ డైరక్టరు శ్రీ డి. విశ్వనాథ రెడ్డి వైజ్ఞానిక యాత్రగా నెదర్లాండు వళ్ళిమ జర్మనీ స్విట్జర్లాండు ఆస్ట్రియా ఇటలీ వెళ్లే నిమిత్తం యిక్కడనుండి బొంబాయి వెళ్లారు.

బుద్ధ జయంతి ఉత్సవం నిన్న లాలాగూడాలోని బౌద్ధ మందిరంలో జరిగింది ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ ఎం. టి. మల్ కయ్య అధ్యక్షత వహించారు. శ్రీయుతులు ఎస్. ఎస్. బరాడి, డి. శ్రీరాములు ఎస్. జి నజార్ కర్, బి శ్రీధర్, టి బి. రావు బాలకిషన్ రావు తెడి శాస్త్రి వాథం, ఎస్. ఎల్ కాంబ్లే, శ్రీమతి శాంతాబాయి బరాడి మున్నగువారు బుద్ధ దేవుని గూర్చి మాట్లాడారు

* * *

మహబూబ్ కాలేజి పురాతన విద్యార్థి బృందం వారి ఉపాధ్యాయులైన శ్రీ టి రవి చందర్ నాయకత్వాన వైజ్ఞానిక యాత్రకై గడ్డిణ ఇండియా సిలోన్‌కు బయల్దేరి వెళ్లారు

మద్రాసులోని సిలోన్ రాయబారి బృందానికి కావలసిన ప్రయాణ సౌకర్యాలు ఏర్పాటు చేసినట్టు తెలుస్తోంది

* * *

ప్రముఖ కంట్రాక్టరు శ్రీ కె. విరంగారెడ్డి కుమార్తె చిరంజీవి సౌభాగ్యవతి విమలాదేవికి, శ్రీ ఎం. కృష్ణకుమారరెడ్డి ఎం. ఎ. కి హుకూయతీ నగరులో వివాహం జరిగింది

ఉద్యోగులు, పెద్దలనేకులువచ్చి వధూవరులను ఆశీర్వదించారు.

హైదరాబాదు జిల్లా నర్సులశాఖ విదేశాలలో నర్సులకుగల అవకాశాలు అనే పుస్తకాన్ని ప్రచురించాలని తీర్మానించారు.

కార్మిక సంఘాలు పలనే తమకు కూడా ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకొని, దానిద్వారా ప్రభుత్వానికి విన్నపాలు తెలిపేందుకు ప్రయత్నించాలనే తీర్మానం చేసారు.

* * *

జాతీయ సమైక్యతా పరిరక్షణ సంస్థవారు తిలక్ రోడ్డులోఉన్న ఆంధ్రసారస్వత పరిషత్తు ఆవరణలో యీ నెల 22వ తేది బుద్ధజయంతి ఉత్సవం జరుగుతుంది

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ప్రారంభోత్సవం చేస్తారు

శ్రీ డి డి ఇటాలియా అధ్యక్షత వహిస్తారు

మంత్రులు ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య పి వి నరసింహారావు శ్రీమతి టి ఎస్ సదాలక్ష్మి మున్నగువారు మాట్లాడుతారు

* * *

అనంపురా శ్రీ అలి చేతివేమల ప్రదర్శన సందర్భంలో రేపు సాయంకాలం రెండుగంటలకు అజాంపురా కాలిల మిడిల్ స్కూలులో కార్మిక

కాశవాణి

మంగళవారం 22-5-62

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాత్ 6-35 ప్రారంభని (విజయవాడ మండి రిలే) 6-55 కార్యక్రమ వివరణ 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీతశిక్షణ (విజయవాడ మండి రిలే) 7-30 విజయవాడ వలె 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 శ్రీ ఖండే తుమ్రీ లైరవి 8-45 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికులకార్యక్రమం సంగీత్: ఘజల్. గీత్ ఫిల్మ్ ఎ. సత్తార్ 1-15 పైయాత్ సంగీత్: శాస్త్రీయ సంగీత్ 1-30 వాద్య సంగీత్ 1-60 తెలుగులో వార్తలు 2-00 హైదరాబాద్ వలె 2-10 ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాద్ వలె 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 సాహిత్యనందిని (విజయవాడ మండి రిలే 6-30 నగరవాడి లేడీస్ వెయిటింగ్ రూమ్ రూపకము 7-00 తెలుగులో వార్తలు 7-15 కన్నడ లోతలకు 7-30 ఉపాలిందు: గీత్ 7-45 రేడియో వార్తావాహిని 8-00 అత్తక్ యాద్ హై ప్రసంగము (ఉర్దూ) గులాం వంజకన్ షాద్ 8-10 విరామ సంగీతం 8-15 లోతల ఉత్తరాలకుజవాబులు 8-25 విరామ సంగీత 8-30 ప్రతిభధ సంగీత మ్యాగజైన్ కార్యక్రమము 8-55 పార్ల మెంటులో నేడు 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 హిందూస్థానీ సంగీత కచేరీ (బొంబాయి మండి రిలే) 11-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

60.12 మీ (4990 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాదు ఎ వలె 6-45 ప్రసార సమాప్తి.

ప్రసారము 1 (తరువాయి) 49.02 మీ (6120 లోసై)

8-00 హైదరాబాదు ఎ వలె 8-45 ప్రసార సమాప్తి

49.02 మీ (7140 లోసై)

12-30 హైదరాబాదు ఎ వలె ఆర్ వెంకటరామన్ 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60 12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాదు ఎ వలె 3-30 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-45 హైదరాబాద్ ఎ వలె 8-00 లయచిత్రం 8-15 హైదరాబాద్ ఎ వలె 9-15 ఎ. ఆర్. వెంకటరామన్ 9-30 హరికథ (విజయవాడ మండి రిలే) 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాతం 6-35 భక్తిరంజని 6-55 ప్రసార విశేషాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ 7-30 వంగల సూర్యశాంతం. వీణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాదు మండి రిలే) 1-00 పేరణం స్త్రీల కార్యక్రమం 1-30 లలిత సంగీతం 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 సాహిత్య నందిని సాహిత్య కార్యక్రమం 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-45 రేడియో వార్తావాహిని (హైదరాబాద్ మండి రిలే) 8-00 వంగల సూర్యశాంతం. వీణ 8-45 ఉభయకుశలోపరి కోర్కెల ఉత్తరాలకు జవాబులు 8-45 ఫిల్మ్ సంగీతము 9-00 ఆంగ్లము వార్తలు 9-15 శాస్త్రీయ సంగీతము 9-30 హనుమత్సందేశము హరికథ వాతావరణ సూచన ప్రసారసమాప్తి

భారతదేశానికి నార్వే సహాయం

ఓస్లో, మే 20

భారత దేశంనుంచి అభివృద్ధి చెందుతున్న దేశాలకు సహాయాన్ని ఎక్కువ చెయ్యటం విషయంలో నార్వే సంకల్పాన్ని ఆదేశ శాస్త్రాంశిక విదేశాంగ మంత్రి శ్రీ ఓ పి గుండెర్ సేన్ నార్వేలో పర్యటన ముగించిన భారత పత్రికా విలేకరులతో జరిపిన ఒకఇంటర్వ్యూలో వ్యక్తంచేశారు (రాయిటర్)

Printed by K. R Pattabhiram. B.A. for the Proprietors at the Deccan Chronicle Press. 36 Sarojini Devi Road Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandaeopal I.M.E.E. Editor: Gora Sastri.

దుర్గాపూర్ ఉక్కు కర్మాగారం మూడవ బ్లాస్టు ఫర్నేస్

(ఆ):

ఉత్పత్తి ప్రారంభం

న్యూఢిల్లీ, మే 20

దుర్గాపూర్ ఉక్కు కర్మాగారంలోని మూడవ బ్లాస్టు ఫర్నేసును ఈవేళ ఉత్పత్తి ప్రారంభించింది. దీని మూలంగా మూడు బ్లాస్టు ఫర్నేసులు కలిసి ఇనుము సాలుసరి ఉత్పత్తి మిలియన్ టన్నులకు మించుతుంది ఒక్కొక్క ఫర్నేసు ఉత్పత్తిశక్తి రోజుకు 1250 టన్నుల ఇవ్వడం మొత్తం కర్మాగారంలో ఇనుము ఉత్పత్తి సాగుతోంది

తృతీయ ప్రణాళికా కాలంలో దుర్గాపూర్ ఉక్కు కర్మాగారపు సాలుసరి ఉత్పత్తి శక్తిని 1 6 మిలియన్ టన్నులకు పెంచడానికి ఉద్దేశిస్తున్నారు

కురాను స్త్రీలు టోకియో గోష్ఠిలో చర్చ

టోక్యో, మే 19

ముస్లిం స్త్రీల వారసత్వపు హక్కులను కురాను భంగ పరుస్తున్నదనీ ముస్లిం ముస్లిం దేశాలకు చెందిన ప్రతినిధులు మొన్న యు. ఎన్. అధ్వర్యంలో జరిగిన గోష్ఠికి నివేదించారు

"కృతులికి చట్టాల్లో స్త్రీల స్థానం" అనే విషయాన్ని చర్చించేందుకు యు. ఎన్ నే పర్పాటు చేయబడిన "గోష్ఠి"లో 20 ఆసియా దేశాలకు న్యూజిలాండు ఆస్ట్రేలియాలకు చెందిన 70ప్రతినిధులూ, 80 పరిశీలకులూ దిగువ పట్టణంలోని ఒక హోటలులో సమావేశమైనారు.

కురానులోనివల, కుమారైలకు కుమారుల వారసత్వపు హక్కుల్లో సగతిని మాత్రమే ఉన్నదని ముస్లిము ప్రముఖులు వివరించారు.

కొరియన్ అమ్మాయిలకు. ముస్లిం మతానికి చెందినప్పటికీ వారసత్వంలో సగం హక్కు మాత్రమేఈయబడుతున్నదని దక్షిణ కొరియా ప్రతినిధులు తెలిపారు.

ముస్లిం అమ్మాయిలకు ముస్లిమేతరులు తలంచినంతగా ఈ విషయంలో వివక్షత చూపబడుట లేదని సింగపూరు ప్రతినిధి అన్నాడు

తన ఆస్తిలోని మూడవ పాలును తన కిష్టం వచ్చిన రీతిగా విల్లు ద్వారా సంక్రమింపజేయడానికి కురాను ప్రకారం తండ్రికధికారమున్నదనికురానులో విధింపబడ్డ భాగాన్ని కన్న కుమార్తెకు ఎక్కువ ఆస్తి నిచ్చుటకై ఈయవకాశాన్ని వినియోగించుకోవచ్చునని ముస్లిములన్నారు

స్త్రీలకు, పురుషులకు వారసత్వంలోని హక్కుల మూల భూత పరిష్కారం కొరకింకెక్కువగా ప్రయత్నించవలసిన అవసరముందని సమావేశంలో పాల్గొన్న వారందరూ అంగీకరించారు (ఏ. పి.)

హైదరాబాదు జిల్లాకు మంచినీటి బావులు

హైదరాబాద్, మే 19

హైదరాబాదు జిల్లా పరిషత్తు నిన్న ఇక్కడ సమావేశమై 1961-62 సంవత్సరం త్రాగు నీటి బావుల పథకాన్ని కేటాయించింది. 184 త్రాగు నీటి బావులను రూ. 4 06;100 ల ఖర్చుతో చేపట్టింది. త్రాగు నీటి బావులను మాత్రమే వినియోగించాలని నిర్దిష్టమైన నిబంధన విధిస్తూ ప్రభుత్వం రూ. 1 97,160 లను కేటాయించింది ఈ పనులకు మొత్తానికి రూ 97 569.81 ల ఖర్చును అప్పుడే నిర్దేశించారు.

త్రాగునీరు లోటుగావున్న ప్రాంతాలలోను నీటి సరఫరాకై 125 మంచి నీటి బావులను కేటాయించవలసిందని యీ కమిటి ప్రభుత్వాన్ని కోరింది.

జిల్లా పరిషత్ కార్యాలయ భవనాల నిర్మాణానికి కేటాయించిన రూ 3 10 లక్షల రూపాయలలో రూ. 1,86 886 లను ప్రస్తుత జిల్లా పరిషత్ భవనాలను కొనడానికి వినియోగించారు. ఈ భవనాలను మిగుతా డబ్బులో పునర్నిర్మించడానికి ప్రభుత్వామోదముద్రను కోరడానికి నిర్ణయించారు.

హైద్రాబాదులో మంచుగడ్డల విక్రయం

హైదరాబాదు, మే 19

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మత్స్యశాఖ తమ మంచుగడ్డ ఫ్యాక్టరీలో మంచుగడ్డలను తయారుచేస్తున్నది హైదరాబాదు టాంక్ బండ్ నద్ద ఉన్న మత్స్యశాఖా డైరెక్టరు కార్యాలయంలోని విక్రయ విభాగంలో 1962 మే 16 వ తేదీనుండి దిగువ విధంగా అమ్మకానికి మంచుగడ్డ లభ్యమౌతుంది

అమ్మకం వేళలు.- ఉ. 9-30 గంటల నుండి మ. 12 గంటలవరకు.సా. 3 గంలనుండి 6 గం. వరకు

మంచుగడ్డధర:-ఫిబ్రవరి నుండి జూన్ వరకు చిల్లరధర కిలోగ్రాంకు రూ. 0-08 న. పై. టోకుధర టన్నుకు 50.00 లు.

జూలై నుండి జనవరి వరకు - చిల్లరధర కిలోగ్రాంకు రూ:-0 04 న పై. టోకు ధర టన్నుకు రూ. 30.00

రెండో వివాహానికి పూనుకొన్న యువకుడు

కోర్టుకు హాజరుకావలసినదిగా నేగర మేజిస్ట్రేట్ ఉత్తర్వు

సికింద్రాబాద్ మే 19

గత శుక్రవారం నాడు సికాపల మండిలో నీలకంఠం అనే యువకుడు 10 ఏళ్ళ బాలికను పెళ్ళిచేసుకుంటూ ఉండగా, ఆ వివాహం చెల్లనేరదని లక్ష్మీబాయి అనే 12 ఏళ్ళ బాలిక, అసిత.డ్రి ఆభియోగం తెచ్చిన కారణంగా ఉద్రిక్త పరిస్థితి నెలకొంది వరుడు నీలకంఠం లోగడే లక్ష్మీబాయిని వివాహమాడాడని ఆరోపించబడింది

పోలీసులు కూడా ఏమీ చేయలేకపోయినారు

కాబోయే వదువు తల్లిదండ్రులకు వ్యతిరేకంగా ఇంజక్షన్ ఉత్తర్వు జారీ చేయవలసిందిగా అభ్యర్థిస్తూ వ్యాయవాది పి. అనంతరెడ్డి, నగర అయిదవ మేజిస్ట్రేటు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

నీలకంఠం అనే అతను ఇంతకుపూర్వం తనకుమార్తెను వివాహం మాడాడనీ. తిరిగి ఇప్పుడు మరో వివాహానికి పూనుకొన్నందున దీనిని నిలుపుదల చేయవలసినదనీ లక్ష్మీబాయి తండ్రి ముఖ్యాలు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

కోర్టులో హాజరవవలసిన నీలకంఠానికీ, కాబోయే వధువుకు, మామగారికి నోటీసు జారీచేయవలసినదని మేజిస్ట్రేటు ఆదేశించారు

బ్యాంకు నోట్లను లెక్కపెట్టే యంత్రం

లండన్, మే 19

"మాడల్ 500" బ్యాంకు నోట్లు లెక్కపెట్టే యంత్రంవంటివి రెండు శాఖాలని ఓస్టెరిక్ లాండిస్ బ్యాంక్ ఆఫ్ వియన్నాడిలారూ ఇన్స్ట్రుమెంట్స్ సంస్థను కోరింది ఇటీవల హనోవర్ సంతలో యీ కంపెనీకి యీ ఆర్డరు యివ్వబడింది. ఈ యంత్రం 500 బ్యాంకు నోట్లను వందల్లోగాని 1నుండి 99 వరకు సంఖ్యలోగాని వర్తమాన అంకెను డయల్ చెస్తే లెక్కపెట్టగలుగుతుంది మరి 100 బ్యాంకులుకూడా యీ యంత్రంపట్ల శాఖాలనే ఆసక్తి చూపించాయని, మాడల్ 500 మాడల్ 100 యంత్రాలు శాఖాలనే కోరికమకనవరచినట్లు డిలాకూ ఇన్స్ట్రుమెంట్స్ సంస్థ అంటున్నది.

గ్రామాలకువిద్యుచ్ఛక్తి సరఫరా

హైదరాబాదు మే 19

1961-62 వ సంవత్సరంలో హైదరాబాదు జిల్లాలోని 67 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేసినట్టు 1962 మే 12 వ తేదీన జరిగిన హైద్రాబాదు జిల్లా పరిషత్తు రెండవ స్థాయీ సంఘ సమావేశంలో ప్రకటించారు.

రెస్నెడీ దంపతులు సాహిత్యప్రియులు. వారు అమెరికాలోని నోబెల్ బహుమతి విజేతలైన నవలా రచయిత్రి పెరల్ బక్‌ను, కవి రాబర్ట్‌ను వైట్ హౌస్‌లో విందుచేసి సత్కరించినప్పటి దృశ్యం

శాస్త్ర, సాంకేతిక పరిభాష

(ఆ):

సిమ్లాలో మే 22 నుంచి చర్చాగోష్ఠి

న్యూఢిల్లీ, మే 20

భౌతిక విజ్ఞానం రసాయనశాస్త్రం గణితశాస్త్రాలలో తొలి డిగ్రీ స్థాయి వరకూ సాంకేతిక పరిభాషను ప్రమాణీకరించేందుకు సిమ్లాలో యీ నెల 22 వ తేదీనుంచి వాలుగువారాలపాటు ఒక చర్చాగోష్ఠి జరుగుతుంది.

డాక్టర్ డి ఎస్. కఠారీ యీ చర్చాగోష్ఠికి దర్శకులుగా వుంటారు

కేంద్ర విద్యామంత్రిత్వశాఖ శాస్త్ర సాంకేతిక పరిభాషా స్థాయీ సంఘం అధ్వర్యం క్రింద యీ చర్చాగోష్ఠి ఏర్పాటు చేయబడుతోంది.

శాస్త్ర సాంకేతిక పరిభాషా సంఘం సభ్యులు భౌతిక విజ్ఞాన రసాయన శాస్త్ర గణిత శాస్త్ర పండితులూ సంపాదకులూ కేంద్ర విద్యామంత్రిత్వశాఖలో పనిచేస్తున్న పరిశోధకులూ యీ చర్చాగోష్ఠికి హాజరవుతారు.

అధికార భాషా సంఘం, అధికార భాషా పార్లమెంటరీ సంఘాల సిఫార్సుల మేరకు శాస్త్ర సాంకేతిక పరిభాషా సంఘం 1961 నవంబరులో డాక్టర్ డి ఎస్ కఠారీ అధ్యక్షతక్రింద నియమించబడింది శాస్త్ర సాంకేతిక పదావళిని రూపొందించేందుకు యీ సంఘం యిదివరకే కొన్ని సూత్రాలను నిర్దేశించింది.

నశించిపోతున్న పక్షి జాతులు

లండన్, మే 19

దాదాపు 100 రకాలకైగా పక్షులు రూపు మాసిపోయే ప్రమాదం ఉన్నదని బ్రిటిషుపక్షుల శాస్త్రజ్ఞుడు జేమ్స్‌ఫిషర్ "ఇంటర్నేషనల్ జూ ఇయర్ బుక్" రెండవసంపుటలో వ్రాశాడు ఆల్బెట్రాస్ జాతికి చెందిన రెండు పక్షులు "నేనే" అనబడేహ వాయ్‌జాతు కవాలమాంసాన్ని ఆహారంగాస్వీకరించే, ఏడురకాల పక్షులు, వాలుగు కొంగలు రంగురంగుల రెక్కలు గలిగి ఉండే వాలుగు ఆడపక్షులు యీ ప్రమాదానికి గురియాతున్నాయి. గత సంవత్సరంస్థాపితమైన విశ్వవన్య జీవనిధి ప్రధానాశయం యీ రకర శాల పక్షులు సమసిపోకుండా చూడాలనేదే. (నఫెన్)

రాష్ట్ర పాఠశాలలలో అఫ్షనల్ సబ్జక్ట్‌గా పర్షియన్ భాషబోధన

హైదరాబాదు మే 19

రాష్ట్రంలోని పాఠశాలల్లో వచ్చే సంవత్సరం నుంచి పర్షియన్ భాషను ఐచ్ఛిక విషయంగా ప్రవేశపెట్టడానికి నిర్ణయించినట్టు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది

హైదరాబాదులో వారంరోజులు వున్న డా॥ మహమ్మద్ తఫూజిల్ (ఇరాని వైజ్ఞానిక సలహాదారు) ఢిల్లీకి వెడుతూ పై విషయాన్ని పత్రికా విలేకరులతో చెప్పారు.

ఇక్కడ చదువుతున్న ఇరానీ విద్యార్థులకు తెలుగుభాష ఏవిధంగాను వారి నిత్యజీవితంలో పనికిరాదుగాన, దానిని తగ్గించడమైందని కూడా వారు తెలియజేసారు కేంద్రప్రభుత్వం ఇరానీ విద్యార్థులకు చేస్తున్న సౌకర్యాలనే. రాష్ట్ర ప్రభుత్వంకూడా చేయ సమకట్టినట్టు తెలుస్తోంది

పై విధంగా చేయడం వలన భారత-ఇరానీ దేశాల మైత్రి మరింత అధికమౌతుందని డా॥ మహమ్మద్ తెలియజేశారు (ఎ. ఎస్. ఎస్)

ఎగుమతిచేసిన వస్త్రాలు నూలు మేరకు ప్రతి దిగుమతులు

న్యూఢిల్లీ మే 19

నూలు వస్త్రాల ఎగుమతిని ప్రోత్సహించే పథకం క్రింద 1962 ఏప్రిల్ — జూన్ కాలంలో ఒవుళి మిల్లులు ఎగుమతి చేసిన వస్త్రాలు నూలు మేరకు ప్రతి దిగుమతి అనుమతించ బడుతుంది.

ఎగుమతి చేసిన వస్త్రాలు నూలు విలువలో 66/3 వంతులు ముడి ప్రతిని దిగుమతి చేసుకోడానికి మిల్లులకు అనుమతి యిస్తారు మిల్లులు సన్నం అతి సన్నం వస్త్రాలు 60 నంబరు అంతకు మించిన నూలు ఎగుమతి చేసివుండి సరుకుల విదేశాలనుండి ఎగుమతి చేసుకున్న ప్రతిలో తయారైన పక్షంలో దిగుమతి చేసుకున్న ప్రతి అంతా తమ మిల్లులలో వాడకానికి వుంచుకోవచ్చు ఇతర సందర్భాలలో 30 శాతం మాత్రం వుంచుకొని మిగిలిన మొత్తం టెక్సుటైల్ కమిషనరుకు అందచేయాలి

మూడేసి నెలలకు దిగుమతి అర్హతలను టెక్సుటైల్ కమిషనరు ధృవపరచాలి. దిగుమతి లైసెన్సులకోసం దరఖాస్తులు అతర్వాత బొంబాయిలోని ఎగుమతులు దిగుమతుల జాయింటు చీఫ్ కంట్రోలరు పరిశీలిస్తారు.

మెక్సికోలో భూకంపం

ముగ్గురి మృతి

మెక్సికో మే 20

నిన్న ఉదయం మెక్సికోలో తీవ్ర భూకంపం కలిగి ముగ్గురు మరణించారు ఒకరు గుండె ఆగిపోవడంవల్ల మరొకరు కారు నడుపుతూ కంట్రోలు తప్పి పోవడంవల్ల మరొకరు మేడమీద నుంచి క్రింద పడటం వల్ల మరణించారు.

శిస్తు బకాయిలవసూళ్ళ నిలుపుదలకై అభ్యర్థన

రెవిన్యూమంత్రికి తెలంగాణా మహాసభ విజ్ఞప్తి

హైదరాబాదు మే 19

తెలంగాణా మహాసభ కార్యనిర్వాహకవర్గ సమావేశం మొన్న శ్రీ గులాం మహమ్మద్ ఖాన్‌లోడి అధ్యక్షతను యిక్కడ జరిగింది

రెవెన్యూ బకాయిలను రైతుల నుండివసూలుచేయడంలోచేయబడుతున్న ఉద్యోగస్తుల చర్యలను పేర్కొంటూ రెవిన్యూ మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డికి వివరిని తెలియజేస్తూ తీర్మానించబడిగిది.

తెలంగాణా ప్రాంతాల లోని రైతుల పరిస్థితులను గమనించి, బకాయిలను వసూలు విషయంలో ఆలోచించ వలసిందిగా, రెవిన్యూ మంత్రి వద్దకు రాయబార పంపటానికి తీర్మానించారు.

నల్లగొండ సహకారసంఘం

మంత్రి ఆలపాటి వారి పరిశీలన

హైదరాబాదు మే 19

నల్లగొండ నాగార్జున గృహనిర్మాణ సహకార సొసైటీవారు మునిసిపల్ పరిపాలనా, గృహనిర్మాణ శాఖ మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యకు ఒక మెమోరాండంను సమర్పించారు

అప్పుగా యివ్వదలచిన మొత్తం అంతా యిచ్చేంతవరకూ, దానిమీద వడ్డీ వేయకూడదనీ, ఆ వడ్డీ పూర్తి మొత్తం యిచ్చిన రెండు సంవత్సరాల తర్వాత నుంచీ వేయాలనీ. గృహనిర్మాణం పూర్తి అయిన మూడు సంవత్సరాల తర్వాత ఆమొత్తాన్ని వాయిదాల పద్ధతిని తీసుకోవాలని మెమోరాండంలో వున్నాయి.

జంటనగరాలలోకూడ గృహనిర్మాణ సౌకర్యాలు కల్పించాలనీ తెలంగాణా ఢిల్లీలోని బ్రిటిష్ హైకమీషనర్‌చే ఆంధ్ర జిల్లాలకు సమానంగా మొత్తాలని పంచాలని మెమోరాండంలో తెలియజేయబడింది వెనుకబడ్డ ప్రాంతంగా వున్న తెలంగాణా యందు ప్రత్యేక శ్రద్ధ వహించాలనికూడా అందు పేర్కొనబడింది.

మంత్రి వాటన్నిటిని సావకాశంగా పరిశీలించారు

శ్రీయుతులు డా॥ వి సుదర్శనరావు టి వెంకటనారాయణ రాయబార వర్గంలో వున్నారు. (ఎ. ఎస్ ఎస్)

భారత దేశంలో మెక్సికన్ రాయబారి నియామకం

న్యూఢిల్లీ మే 19

శ్రీ ఓక్టేవియో పాస్ లా జా సో భారత దేశంలో మెక్సికన్ రాయబారిగా నియమితులయ్యారని విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ నేడొక పత్రికా ప్రకటనలో వెల్లడిచేసింది

శ్రీ లాజాసో సుప్రసిద్ధ కవి, వ్యాసకర్త అయన అనేక సాహిత్య గ్రంథాలు ప్రచురించారు ఆయన రచనలలో అనేకం ఫ్రాన్సులోనూ అమెరికాలోనూ అనువదింపబడి ప్రచురితమయ్యాయి.

పిజో పాకిస్తాన్ వస్తాడట

తన ప్రతినిధి వర్గాన్ని కలుసుకొంటానని ప్రకటన

లండన్, మే 20

భారత్ పరిహద్దులను దాటి ఇటీవల పాకిస్తాన్‌లో ప్రవేశించిన తన సహచరులు నాగా విద్రోహుల ప్రతినిధి వర్గాన్ని కలుసుకొనేందుకై తాను పాకిస్తాన్ వెళ్ళగలనని నాగా తిరుగుబాటు నాయకుడు ఎ జెడ్. ఫిజో నిన్న ఇక్కడ ఒక ప్రకటన చేశారు.

ఆ ప్రతినిధి వర్గంతో తిరిగి బ్రిటన్ వచ్చి, తరువాత బ్యాంకాక్ సమితికి వెళ్ళాలని ఆశిస్తున్నానని ఫిజో తన ప్రకటనలో పేర్కొన్నారు.

నాగా తిరుగుబాటు దళాధిపతి జనరల్ కైటో వాయు కత్వం క్రింద సైనిక రక్షణతో ఆ ప్రతినిధి వర్గం తూర్పు పాకిస్తాన్ లో ప్రవేశించినదనీ, దానిలో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారనీ ఫిజో పేర్కొన్నారు.

స్వతంత్ర నాగా రాష్ట్రాన్ని కాంక్షిస్తున్న నాగా విద్రోహులు గత ఎనిమిది సంవత్సరాల నుంచీ భారత దళాలతో గొరిల్లా యుద్ధం కొనసాగిస్తున్నారు.

ఫిజో తన ప్రకటనలో ఇంకా ఇలా పేర్కొన్నారు : "40వేల మందిగల భారతదళం, ఇతర పాలకాధికారులు ఆక్రమించిన భూభాగాలలో సుమారు 500 మైళ్ళ ప్రయాణంచేసి ఆ ప్రతినిధి వర్గం పాకిస్తాన్ లో ప్రవేశించింది.

ఈ ప్రయాణానికి మా శ్రీం అరువారాలు పట్టింది. స్వాతంత్ర్యాన్ని కోరుతున్న నాగా విద్రోహుల సామర్థ్యం దీనివల్ల రుజువవుతున్నది."

ఈ ప్రతినిధిపై నేనిప్పాటికి విచారణ జరపవలసినదిగా కామనాల్త్యరాజ్య సమితికి విజ్ఞప్తి చేసుకున్నామని ఫిజో అన్నారు.

(పి. టి. ఐ)

సాంకేతిక విద్యా సంస్థలలో మెట్రిక్ పద్ధతిలో బోధన

న్యూఢిల్లీ, మే 20

సాంకేతిక విద్యా సంస్థలలో మెట్రిక్ పద్ధతిలో బోధన. 1962-63 విద్యా సంవత్సరం నుంచి క్రమంగా ప్రవేశపెడతానాని ప్రస్తుతం వున్న పరిశ్రమలు కొత్త పద్ధతికి అనుగుణంగా మార్పు చేయడంకాని లేక కొత్తవి కొనడంకాని జరుగుతుందని ప్రస్తుత ప్యాకంగ్రాలమని తిరిగి వ్రాయడంలో రచయితలకు సహాయం ఉంటుందని కేంద్ర వైజ్ఞానిక పరిశోధనలు, పాంస్కృతిక వ్యవహారాల మంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ లోక్ సభలో శ్రీభగవత్ కర్యూఆజాద్ ప్రశ్నకు సమాధానంగా తెలియచేశారు.

పరిపాలనా సామర్థ్యం!

(ఆంధ్రభూమి విలేకరి)

హైదరాబాదు, మే 20

తన బకాయీలన్నిటిని చెల్లించివేసిన ఒక విద్యుచ్ఛక్తి వాడకందారుకు ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డు బకాయీలు చెల్లించ వేయవలసినదని ఒక నోటీసు జారీచేసినందుకు ఆశ్చర్యం కల్గింది.

తిరుమలగిరి ప్రాంతంలో నివసించే ఈవ్యక్తికి ఈసంవత్సరం 14వ న ప్రిల్ నాడు రు. 4.08 నయా పైసల కొక బిల్లు చేరింది: రు 0 86 న యా పైసలు డిస్కౌంటు మినహాయించి మిగతా రొక్కాన్ని ఇతడు రెండవ నాడే చెలించి వేశారు.

బోర్డు మండి. నిన్న నోటీసుల్లో, 1968 25వ మే లోగా చెల్లించ వలసిందనీ లేనిచో ఈయన విద్యుచ్ఛక్తి సప్లై నిలిపివేయబడుతుందనీ ఇతనికీయబడ్డది.

ఈ నోటీసులో ఈవంకే చెల్లించబడ్డ ఏప్రిల్ మాసపు బిల్లు ఉల్లేఖింపబడుట మరింతవిడ్డూరంగాఉంది. బిల్లు మీద నోటీసుమీద బోర్డు డిప్యూటీ చీఫ్ అకౌంటెంటు సంతకం ఉంది.

చిక్కడపల్లిలో ముఖ్యమంత్రి జన్మదినోత్సవం

హైదరాబాదు, మే 20

ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారి 60వ జన్మదినోత్సవ సందర్భంలో చిక్కడపల్లిలోని జవాహర్ లేబర్ కాలనీలో ఒక ప్రార్థన సమావేశం జరిగింది. హరిజన యువక సమాజాధ్యక్షుడు శ్రీ ఎం. నర్సింలు అధ్యక్షతన వహించారు.

ప్రజాభ్యుదయానికై ముఖ్యమంత్రి చేయుకున్న వివిధ కార్యాల్ని వారు తమ ప్రసంగంలో కొనియాడారు.

సర్వశ్రీ దత్తనగర హరిజన యువక సమాజం అధ్యక్షుడు ఎం. శివశంకర్ బొగ్గులకుంట హరిజన యువక సమాజపు కార్యదర్శి డి. తులసీదాస్ సంజీవరెడ్డిగారి సేవల మన్నడించారు. సమాజ సేవకులైన బుంగేలీ కూడ మాట్లాడారు.

(ఎ. ఎస్. ఎస్.)

రెడ్డిబాల, బాలికలహాస్టళ్లు

11వ జూన్ నుండి తిరిగి ప్రారంభం

హైదరాబాదు మే 20

ఆబిడ్ సాప్ మఱియు నారాయణగూడాలలోని రెడ్డి బాలుర. బాలికల హాస్టళ్లు 11వ జూన్ నుండి మళ్లీ తెలుపబడతాయి. దీనిలో చేరగోరే విద్యార్థులు 1వ జూన్ లోపల చక్కగా నింపబడిన తమ అభ్యర్థనా పత్రాలను రూ 30/— డిపాజిటుతో సహా పంపించాలి. విద్యార్థి చేతనాలకై దరఖాస్తులు పంపుటకు ఆఖరు తేదీ 15 జూలై 1962.

(ఎ.ఎస్.ఎస్.)

బియ్యం మండలాలను రద్దుచేసే సూచన

బొంబాయి మే 20

బియ్యం రవాణా విషయంలో జోనల్ పద్ధతికి స్వస్తి చెప్పాలని తన మంత్రిత్వశాఖ ఆదుర్దాతో ఉన్నదని కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ నిన్న యిక్కడ చెప్పారు.

ఈ లక్ష్యం మొదట చర్యగా తక్కువరకం బియ్యం రవాణాపై అన్ని నిర్బంధాలను తొలగించాలని తాను సూచించినట్లు కాని అలా జరిగితే బియ్యంలో కల్తీ ఏర్పడే ప్రమాదం ఉంటుందని చెప్పినందున ఆ ప్రతిపాదనను విరమించినట్లు శ్రీపాటిల్ తెలియచేశారు.

సాధ్యమైనంత త్వరలో బియ్యం రవాణాపై అన్ని నిర్బంధాలను తొలగించడమే ప్రభుత్వ ఆశయమని ఆయన పేర్కొన్నారు. (పి.టి.ఐ.)

మూరత్. మే 18

నిన్నరాత్రి ఇక్కడ 200 మంది ఆవందాడిచేయగా ఇద్దరు పోలీస్ సబిన్స్పెక్టర్లు. ఏడుగురు కానిస్టేబిళ్ళు గాయపడ్డారు మద్యం తయారుచేసే ఒక ప్రాంతంపై పోలీసులు దాడిజరుపుతూ ఉండగాఈసంఘటన జరిగింది.(పి.టి.ఐ.)

దక్షిణ వియత్నాం శాంతి భద్రతల రక్షణలో కాంబోడియా సహకారం

ప్రిన్స్ సిహనౌక్ హామీ

ఫ్నాంఫెన్, మే 20

దక్షిణ వియత్నాం పరిస్థితితో తమకు ప్రత్యక్ష సంబంధం ఉన్నదని కాంబోడియా అధిపతి నోరోడమ్ సిహనౌక్ దక్షిణ వియత్నాం అధ్యక్షునికి ఒక సందేశం పంపారు

దక్షిణ వియత్నాంలో శాంతి భద్రతలు నెలకొల్పడంలో తాము సహకరిస్తామని సిహనౌక్ తన సందేశంలో పేర్కొన్నారు విదేశ హస్తంగం మరణహోయివలయంనుంచి తప్పించుకోవడానికి యత్నిస్తేతప్ప దారుణ విపత్తాన్ని నిరోధించడం సాధ్యపడదని ఆయన తమ సందేశంలో పేర్కొన్నారు

మెక్సికో మే 20

మెక్సికోలోమా మెక్సికో ఆమెరికాల మధ్య విమాన సర్వీసు త్వరలో ప్రారంభమవనున్నట్లు అధికారులు తెలియజేశారు. విమాన చోదకులకు కొద్దిగా జీతం పెంచబడింది ఏ. పి.)

ప్రజారోగ్యశాఖ-ఆంధ్రప్రదేశ్

1962 జూలై 1వ తేదీనుంచి ప్రారంభం కానున్న ఇంటిగ్రేటెడ్ మిడ్ వైఫరీ-కం-హెల్త్ విజిటర్ల శిక్షణకోర్సులో చేరడానికై స్త్రీ అభ్యర్థినుల నుంచి నిర్ణీత ఫారములలో దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ దరఖాస్తులు నీలోఫర్ ఆరోగ్య పాఠశాల హైదరాబాద్, హెల్త్ విజిటర్ల శిక్షణ పాఠశాల, విశాఖపట్నాలలోని సూపరింటెండెంట్లకు 11-6-1962 తేదీబాటికి చేరాలి.

1. కనీస విద్యార్హతలు :—

మెట్రిక్యులేషన్ లేదా దానికి సమానమైన పరీక్ష. యస్. యస్. యల్. సి. లేదా దానికి సమానమైన పరీక్షకు కూర్చున్న అభ్యర్థినుల దరఖాస్తులు కూడా పరిశీలింప బడుతవి.

2 వయస్సు 18 నుంచి 27 సంవత్సరాల మధ్యనుండాలి.

3 శిక్షణకాలంలో అభ్యర్థినులు పాఠశాల భవనాలలో నివసించాలి.

4. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అభ్యర్థినులు మాత్రమే అర్హులు.

5. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అభ్యర్థినులు దొరకనపుడు ఇతర రాష్ట్రాల అభ్యర్థినుల విషయం పరిశీలించబడుతుంది.

6 శిక్షణ